TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 69 శుక్రవారం, ఏప్రిల్ 03, 2026, పేజీలు - 08 వెల : 4/-

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు



### - సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతు న్నాయి .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు మిగతా2లో...

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

- కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం
- ఎటిఎంలా ప్రాజెక్ట్ను వాడుకున్న కెసిఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాలేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో మిగతా2లో...



## యుద్ధాన్ని ఆపేది లేదు.. అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్

**అమెరికా,ఏప్రిల్ 02 :** అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇరాన్ భారీ హెచ్చరిక జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లో యుద్ధాన్ని ఆపేది లేదని స్పష్టం చేసింది. అమెరికా బెదిరింపులకు లొంగబోమని తెలిపింది. యుద్ధం ముగింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రకరకాల ప్రకటనలు చేస్తున్న వేళ ఇరాన్ చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. ఈ మేరకు ఇండియాలోని ఇరాన్ ఎంబసీ తన సోషల్

మిగతా2లో...

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

### - పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు



**సంగారెడ్డి,ఏప్రిల్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజ కవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీని యర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీ యాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోష ల్ మీడియాలో అత్యంత చురుకుగా మిగతా2లో...

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

### - ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు.

మిగతా2లో...

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

- అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం మిగతా2లో...

## భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

### - అక్రమాలకు ఇక చెక్ : పొంగులేటి



**రంగారెడ్డి,ఏప్రిల్ 02 (పిసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.



## ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

## కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

### - ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపె నీయా..? అని మండిపడ్డారు. మిగతా2లో...

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**● వైసీపీ వాకౌట్ ● చర్చలో 11 పార్టీలు..18 మంది సభ్యులు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. దీంతో ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదముద్ర ప్రక్రియ ముగిసింది. ఈ బిల్లును కేంద్రం రాష్ట్రపతికి పంప నుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సం తకం చేసిన తరువాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుం ది. గురువారం రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహా య మంత్రి నిత్యానంద రారు బిల్లును ప్రవే శపెట్ట నున్నారు.రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ బిల్లుపై చర్చకు అనుమతి ఇచ్చారు. అమ రావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో 11 పార్టీలు నుంచి 18 మంది సభ్యులు పాల్గొన్నారు. అయితే వైసీపీ రాజ్యసభలో కూడా బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేసింది.

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు**

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి



అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

## సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

**2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం**

**తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే




గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతు ందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

## యుద్ధాన్ని ఆపేది లేదు.. అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా వేదికగా ఈ ప్రకటన చేసింది."మేం అమెరికా బాంబుల కారణంగా రాతియుగంలోకి వెళ్లడం లేదు. మాకు 7,000 ఏళ్ల నాగరిక చరిత్ర ఉంది. చరిత్రకు ఈ విషయం తెలుసు. అమాయకులైన పిల్లల్ని చంపి, అమానవీయ నేరాలు చేస్తున్న మీరు రాతియుగాన్ని ఆధునిక ప్రపంచంలోకి తెచ్చారు అనేది స్పష్టం" అని తన ట్వీట్‌లో పేర్కొంది. ఇరాన్‌తో యుద్ధంపై బుధవారం రాత్రి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తాము ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం కారణంగా ఆ దేశం రాతియుగంలోకి వెళ్తుందన్నారు. ఇరాన్ సైన్యం, నేవీ పూర్తిగా బలహీనపడిపోయాయని చెప్పారు. యుద్ధాన్ని రెండు, మూడు వారాల్లో ముగిస్తామన్నారు. అయితే, ఇరాన్ మిలిటరీ మాత్రం ట్రంప్ ప్రకటనకు ధీటుగా స్పందించింది. అమెరికాకు తీవ్ర అవమానం జరిగే వరకు యుద్ధాన్ని వదలేది లేదని, అమెరికా పశ్చాత్తాప పడి, లొంగిపోయే వరకు తమ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇరాన్ మిలిటరీకి నష్టం జరిగిందన్న అమెరికా ఆరోపణల్ని కూడా ఆ దేశం ఖండించింది. అమెరికా తమను తక్కువగా అంచనా వేసిందని అభిప్రాయపడింది. ఇరాన్ సైనిక ప్రతినిధి ఒకరు ఈ వ్యాఖ్యలు చేశారు. తమ దేశం దగ్గరున్న సైనిక శక్తి, మిస్సైళ్ల తయారీ గురించి అమెరికా ఇంటెలిజెన్స్‌కు సరిగ్గా తెలియదన్నారు. లాంగ్ రేంజ్ అటాక్ మిస్సైల్స్ డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, స్పెషలైజ్డ్ ఎక్విప్‌మెంట్ వంటివి తమ దేశం దగ్గరున్నాయని ఇరాన్ ప్రతినిధి మీడియాతో తెలిపారు.

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

(మొదటి పేజీ తరువాయి)

హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

(మొదటి పేజీ తరువాయి)

చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.,÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## కమీషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు.

కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమీషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

## రాష్ట్రప్రజలకు కెసిఆర్ హనుమత్ జయంతి శుభాకాక్షలు



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి భక్తుడుగా, బలం, జ్ఞానం, వాక్చాతుర్యం అన్నీకలిసి, అరుదైన వ్యక్తిత్వం కలిగిన జ్ఞానిగా, హిందూ పురాణాలు హనుమంతుడిని కీర్తిస్తాయని కేసీఆర్ తెలిపారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్టు అంజనీ సుతుడు జ్ఞానినాం అగ్రగణ్యం., అంటే జ్ఞానుల్లో అత్యున్నతుడు..అని కేసీఆర్ పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు అన్నట్టు 'న వాక్యదోషం నచ అపశబ్దం'..అంటే., ఎటువంటి దోషాలు లేని భాషతో, ఉచ్చారణతో, వ్యాకరణం మీద పట్టుతో వాక్ శుద్ధితో ప్రసంగించే గొప్ప వక్త హనుమంతుడు అని కేసీఆర్ కొనియాడారు. ధర్మరక్షణ కోసం, తాను నమ్మిన శ్రీ రామునికి తన శక్తినంతా ధారపోసి, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండా, ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలమీద మోసిన బలశాలి, వినయానికి ,విజయానికి మార్గదర్శి, మృదుస్వభావి శ్రీ ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. జ్ఞానం వాక్చాతుర్యం బలం భక్తి వినయం అన్నీ కలెగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం హనుమంతుడికే సాధ్యం అన్నారు. వారి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరానికి ఆచరణీయమని కేసీఆర్ తెలిపారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో, తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని హనుమంతుడు రాష్ట్ర ప్రజలకు అందించాలని, ప్రగతి తిరిగి పుంజుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కేసీఆర్ ప్రార్థించారు.

# గ్రంథాలయ పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు...

# విజ్ఞానాన్ని పంచుటలో ముందంజలో చైర్మన్ వీరబాబు

**- గ్రంథాలయాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న చైర్మన్ పసుపులేటి వీరబాబు**





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

జిల్లా గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో గ్రామపంచాయతీ నందు నూతన గ్రంథాలయం పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేశారు. గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అత్యంత చొరవ తీసుకొని పబ్లిక్ రీడింగ్ రూమ్ మంజూరు చేసారు.గ్రంథాలయలు దేవాలయాలని గ్రంథాలయాలు ఉపయోగించుకోవడం వల్ల మనిషి సమాజంలో ఒక మంచి ఆలోచనపరుడుగా మారడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తు పునాదులు వేసుకోవడానికి మార్గాలు అని సమాజంలో ఒక మనిషి మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలంటే గ్రంథాలయాలు అందులో ఉండే పుస్తకాలు పాత్ర అతి ముఖ్యమైనది అని పసుపులేటి వీరబాబు అన్నారు అత్యంత చొరవ తీసుకొని గ్రంథాలయ ఏర్పాట్లు చేశారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటుకు గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి సహాయ సహకారాలను అందించారు సర్వారంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉంది అని సర్పంచ్ సునీత సంతోషాన్ని వ్యక్తపరిచారు.గ్రంథాల ఏర్పాటు చేయడంతో పని పూర్తి కాలేదని పౌరులు గ్రామ ప్రజలు దాన్ని వినియోగించుకున్నప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు, గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పుస్తకాలు అందించి సమాజ అభివృద్ధి పాటుపడాలని వీరబాబు సూచించారు. టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ... గ్రంథాలయ అభివృద్ధిలో వీరబాబు చేయుచున్న అభివృద్ధి రాష్ట్రంలోని మంచి పేరు పొందిందని గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్వారం సర్పంచ్ సునీత, సహకార సొసైటీ మాజీ చైర్మన్ మంద వీర హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మందిపల్లి,యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోరక్తదానము,




**నమస్తే భరత్,2=4=2026=నారాయణపేట జిల్లా**

ధన్వాడ మండలంలోని మంది పల్లి గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మందిపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రైన్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం అత్యంత గొప్పదానం అని, ఇది అత్యవసర సమయాల్లో రోగులకు ఇంత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా సమాజంలో సేవా భావం పెరుగుతుందని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారిని, నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి, రాఘవేందర్ ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ రెడ్డి, కిష్టాపూర్ సర్పంచ్ కొండయ్య, ఉప సర్పంచ్ నరేష్, అనిల్ కుమార్,వెంకట్ రెడ్డి, నరసింహులు, చంద్రశేఖర్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి.

**- ఎమ్మెల్యే పాయం కు దరఖాస్తులు అందించిన మండల కార్యదర్శి సత్ర పల్లి**



**నమస్తే భారత్; మణుగూరు**

సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సమితి సింగారం గ్రామ సభలో పినపాకఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి14 గ్రామ పంచాయతీలు.23 వార్డులలో ఉన్నటువంటి పేదలకు అరులైన వారికి ఇంటి స్థలాలు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాల. ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు, పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మణుగూరు మండలంలో ఉన్నటువంటి పేదలు కూలి చేసుకొని బతుకుతున్నారని మరి కొంతమంది ప్రైవేటు కంపెనీలలో కార్మికులుగా పనిచేస్తూ తక్కువ జీతాలతో కుటుంబానికి పోషిస్తూ. అద్దె భవనాలు నివసిస్తున్నారని, ఎటువంటి స్థోమతి లేక రేకుల కింద గుడిసెలలో జీవిస్తున్నారని అటువంటి పేదలకు ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఎమ్మెల్యేలు ఉచిత హామీలు ఇస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో అమలు చేయడం లోపం జరుగుతుందని అందుకు నిదర్శనంగా మణుగూరు మండలంలో సుమారు 500 కుటుంబాలు అద్దె భవనాలలో కొనసాగిస్తున్నారని మరి కొంతమంది స్థలాలు ఉండి ఇల్లు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలాలు మంజూరు చేసి వారి జీవితాలకు మెరుగైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుడిశాల రాములు, ఎస్ వెంకట్రావు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు పిట్టల నాగమణి, దామల్ల లెనిన్ బాబు, పార్టీ మండల కమిటీ సభ్యులు గుడ్డి భీమయ్య, ఆర్ శ్రీను, పల్లె చంద్రయ్య, శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

# మక్తల్ 4, వార్డ్ లోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**నమస్తే భరత్,,2=4=2026=నారాయణపేట జిల్లామక్తల్**

ప్రజా పాలన ?ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 4 వ వార్డు లో వార్డు సభ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సలర్ పీకే నర్సింహా మరియు నర్సిములు గౌడ్ గుంతలి శివకుమార్ గుంతలి కొండయ్య కుర్వ లింగం బోయ వెంకటేష్ టీ వెంకటేష్ కట్ట వెంకటేష్ నాగరాజ్ గౌడ్ కల్లూరి నందరాజ్ బుక్ కిపర్ వనజ వార్డు ఆఫీసర్ సత్యం గౌడ్ ,వార్డు నంబర్లుపెద్దలు పాల్గొన్నారు

# బి సి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను విమర్శిస్తే ఊరుకోం

**-కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పై మండిపడ్డ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు**



**వేములవాడ** ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమనికోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావుమండిపడ్డారు స్థానిక పత్రిక విలేకరుల తోఈరోజు టెలి ఫోన్ ద్వారమాట్లాడుచు సంజయ్ కి రాజ్యాంగంపై కానీ శాసనసభ నిబంధనలపై గాని ఈ రోజు వరకు అవగాహన ఏర్పడలేదని ఆయనకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రజా పాలన పూర్తిగా అర్థం కావడంలేదని అర్థం అయి ఉంటే కోరుట్ల ఎమ్మెల్యే వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును అర్థరహితంగా విమర్శించడని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు సంజయ్ కి శాసనసభ వ్యవహారాలలో అనుభవం ఉన్న వ్యక్తితో కొన్ని రోజులు శిక్షణ ఇప్పిస్తే ఆయనలో ఏమైనా మార్పు వస్తుందేమో గాని ఇప్పుడైతే సంజయ్ కి ఏ మాత్రం వీటి పై అవగాహన లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి బూతు పదాలతో విమర్శలు చేశాడు అని హరీష్ రావు ను కించపరిచే విదంగా మాట్లాడాడు అని అసత్య ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు గోబెల్స్ ప్రచారం చేయడం బూతులు మాట్లాడడం కల్వకుంట కుటుంబ సభ్యులందరికీ వెన్నతో పెట్టిన విద్య అని నీకు నీ తండ్రికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ తో పాటు మీరందరికి కూడా బూతుల్లో బహుమతి ఇవ్వాల్సి వస్తే భారతదేశ స్థాయిలోనే అతి బూతులు మాట్లాడే వ్యక్తులుగా మీకు మొదటి స్థానం ఉంటుందని అన్నారు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దేశానికి స్వాతంత్రం వచ్చిన కొత్తలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తే నేటికీ చెక్కుచెదరకుండా ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి ప్రాజెక్టులు భారతదేశంలో వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించాయని మెట్టుపల్లి పట్టణంలో మీ ఇంటి పక్కనుండే ఎస్సారెస్పీ కెనాల్ పోతుంది అయినా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలపైనీకు అవగాహన లేదు ఎస్సారెస్పీకాకతీయ కెనాల్ వద్దకు వెళ్లి చూడు ప్రాజెక్టులు అంటే ఏ విధంగా ఉండాలి ఎంత బలంగా పటిష్టమైన నిర్మాణం జరగాలి ఎంత నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలుస్తుంది శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుండి వరద కాలువ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోవై ఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్మించిందని దానిని ఉపయోగించుకుని మీరు కాళేశ్వరం పేరుతో దేశంలోనే అతిపెద్ద అవినీతి అత్యంత లోబభూహిష్టమైనప్రాజెక్టు నిర్మాణంచేశారని అన్నారు కూలిపోయిన ప్రాజెక్టు పేరు చెప్పి పబ్బం గడుపుకున్నారని అన్నారు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణలో చేస్తున్న ప్రజా పాలనపై అవగాహన లేకపోతే తెలుసుకునే ప్రయత్నం చేయు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత అవినీతికి పాల్పడి నిర్మించిన ఒకే ఒక్క ప్రాజెక్టు కాళేశ్వరం అది నేడు కూలిపోయిందో లేదో తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు యావత్ దేశ ప్రజలందరికీ తెలుసు అని అందులో మీ తండ్రి100కోట్ల రూపాయల సబ్ కాంట్రాక్టు పొంది ప్రాజెక్టు కూలి పోవడానికి మీ కుటుంబ కారణమైందని విమర్శించారు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కోరుట్లలో నీ తండ్రి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇబ్రహీంపట్నం మండలంలో సర్పంచ్ మీరుమీ ప్రభుత్వం చేసిన నిర్వాకానికి ఆత్మహత్య చేసుకున్నాడు ఇది నిజం కాదా సంజయ్ దీనికి ఏం జవాబు చెప్తావు అని సూటిగా ప్రశ్నించారు వేములవాడ లో గతంలో విదేశీ పౌ రసత్వమున్న వ్యక్తిని తీసుకువచ్చి వేములవాడలో ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి ప్రజలపై రుద్దిన చరిత్ర మీది ఆ రోజు వేములవాడ నియోజకవర్గం ఎంత వెనుకబడిపోయింది ఈరోజు ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నాడని దూరదృష్ట తో పలు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాడని దీన్ని చూసి ఓర్వలేక ఆది శ్రీనివాస్ పై విమర్శలు చేస్తున్నావని మరోసారి ఆది శ్రీనివాసు పైవిమర్శలు చేస్తే సహించేది లేదని జువ్వడి కృష్ణారావు అన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలి

**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 02** :కొండన్నగూడ సర్పంచ్ అనురాధ సురే ష్ గౌడ్,పంచాయితీ కార్యదర్శి నాగమణి ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ సభలో సర్పంచ్ అనురాధ సురేష్ గౌడ్ ఈకార్యక్రమంలో సర్పంచ్ అనురాధ సురేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం కొండన్న గూడా గ్రామానికి అందిస్తున్న రైతు భరోసా రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి గృహజ్యోతి చేయూత పెన్షన్ల లాంటి వివిధ పథకాల గురించి చర్చించి వాటి ద్వారా ప్రజలు పొందుతున్న ఫలాల గురించి చర్చించడం జరిగింది అదేవిధంగా త్వరలో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశ తలపెట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రతి కుటుంబానికీ అందించ తలపెట్టిన ఇన్సూరెన్స్ పథకం మరియు గ్రామంలో విద్యా ఆరోగ్యం తదితర అంశాలపై మాట్లాడుతూ మొక్కలు పెంచే కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని కార్యక్రమం రోడ్ల అక్రమ కట్టడాల గురించి కూడా చర్చించి గ్రామ అభివృద్ధిలో అందరు పాల్గొని గ్రామ అభివృద్ధి కి ప్రతి ఒక్కరు సహకరించని కోరారు.ఈ హాజీరైనా మాజీ సభ్యులకు గ్రామ పేదలకు ధన్యవాదాలు తెలిపారు.





# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు భరోసా కేంద్రం

**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 2**

**:ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**-బేతంపూడిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**-రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన అజెండా**



రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు.గురువారం టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఎసిఎస్)ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివి ఒక రైతుకు విత్తనం వేసిన దగ్గర నుండి పంట అమ్మే వరకు అండగా నిలిచే ఈ సంస్థలు ఇవి రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.మద్దతు ధర ఇవ్వకుండా రైతులను మోసం చేసే దళారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని,అవసరమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి,సీనియర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజేష్,మండల ఏవో అన్నపూర్ణ,టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్,దాస్ తండా సర్పంచ్ చందర్ సింగ్ రాథోడ్,పెగళ్లపాడు సర్పంచ్ కోరం హనుమంతు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా దేవా నాయక్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్,అలాగే సొసైటీ డైరెక్టర్లు,సీఈఓ చారీ,గుడిపూడి కృష్ణార్జునరావు,ఈది గణేష్,రెడ్యా నాయక్,పోశాలు,సంజయ్,మధురెడ్డి,భూక్యా సర్దార్,సుధీప్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

# మాజీ ఎంపీటీసీ, వెంకటేష్,అన,కి,జన్మదిన శుభాకాంక్షలు,నమస్తే భారత్ రిపోర్టర్ లక్ష్మణ్,



**నమస్తే భరత్,2=4=2026=నారాయణపేట జిల్లామక్తల్**

మాజీ వీుజ కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్ మామ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కౌన్సలర్ రహీం పటేల్, మంజూర్ ఇలాహి, కాంగ్రెస్ నాయకులు నయుమ్ తదితరులు

# చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి**





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్, సీఐ జితేందర్, చుంచుపల్లి ఎస్సైలు రవి, ఉమ ఎస్సై జుబేదా సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామసభలతో ప్రజాపాలన ప్రజలకు చేరువవుతోంది

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా గ్రామసభల నిర్వహణ**

**- విద్య, వైద్యం, సంక్షేమంతో గ్రామాభివృద్ధి సాధ్యం.. జిల్లా కలెక్టర్ అంకిత్**







**నమస్తే భారత్ష భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతిని ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామ, వార్డు స్థాయిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామసభలను పండగ వాతావరణంలో నిర్వహించేలా ప్రభుత్వం యంత్రాంగానికి మార్గదర్శకాలు జారీ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి అవగాహన కల్పించే వేదికగా ఈ గ్రామసభలు ఉపయోగపడతాయని అన్నారు . ముఖ్యంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, చేయూత పింఛన్లు, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను గ్రామ, వార్డు స్థాయిలో విస్తృతంగా వివరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మరియు అల్పాహారం వంటి కొత్త పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో పారదర్శకత కోసం గ్రామస్థాయిలో పెండింగ్ దరఖాస్తులు, అర్హతలు, అవసరమైన ధృవీకరణ పత్రాల వివరాలను తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాభివృద్ధికి విద్య ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు గ్రామసభల్లో పాల్గొని సమస్యలను చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య సేవల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. అశ్వాపురం గ్రామంలో అమలు చేసిన పథకాల వివరాలను వెల్లడిస్తూ,రైతు భరోసా కింద 1,369 మందికి రూ. 2.34 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు కింద 58 మందికి రూ. 2.90 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా రూ. 75.58 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు. గ్యాస్ సబ్సిడీ కింద 1,000 మందికి రూ. 20.11 లక్షలు, చేయూత పింఛన్ల ద్వారా 803 మందికి రూ. 19.33 లక్షలు అందించినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,156 మంది లబ్ధి పొందినట్లు చెప్పారు.కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ కింద 153 మందికి రూ. 82.09 లక్షలు, 1,235 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ. 585.69 లక్షలు, వడ్డీ లేని రుణాలుగా రూ. 28.14 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించి, వాటి అమలుపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు.గ్రామసభల్లో స్థానిక సమస్యలపై చర్చించి, ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి తీర్మానాలు చేయాలని సూచించారు. ఈ వివరాలను ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ సవర్లాల్, ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంఈఓ వీరాస్వామి, తాసిల్దార్, అన్ని శాఖల అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏజెన్సీలో వైద్య విప్లవం:నగరాలకు దీటుగా టేకులపల్లి 'రిమ్స్'లో అత్యాధునిక ఆపరేషన్లు!

**-ఒకే రోజు మూడు కీలక ఆపరేషన్లు విజయవంతం చేసిన టేకులపల్లి 'రిమ్స్' వైద్య బృందం.**

**-నగరాలకు దీటుగా మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి చికిత్స.**

**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 2**

భారతీయ ప్రాచీన వైద్య విజ్ఞానం ప్రపంచానికే దిశానిర్దేశం చేసింది.వేల ఏళ్ల క్రితమే మహర్షి సుశ్రుతుడు క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించి భారతావనిని వైద్యానికి పుట్టినిల్లుగా మార్చారు.అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ,నేటి ఆధునిక కాలంలో అత్యాధునిక సాంకేతికతను జోడించి..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి మండలం ఒక అరుదైన వైద్య విజయానికి సాక్షిగా నిలిచింది.స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని రిమ్స్ హాస్పిటల్ వైద్యులు గురువారం ఒకే రోజు మూడు వేర్వేరు కీలక శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి అందరినీ ఆశ్చర్యపరిచారు.ఒకవైపు 24 గంటలుగా తీవ్రమైన కడుపునొప్పితో,అత్యవసర స్థితిలో వచ్చిన అపెండిక్స్ రోగికి ప్రాణాపాయం తప్పించగా..మరోవైపు మహిళా ఆరోగ్యానికి




కీలకమైన హిస్టరెక్టమీ(గర్భసంచి తొలగింపు)ఆపరేషన్ను గైనకాలజీ విభాగం విజయవంతం చేసింది.అలాగే శరీరంలోని కణితి గడ్డలను తొలగించే లిపోమా సర్జరీని కూడా అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేశారు.మారుమూల గిరిజన ప్రాంతంలో ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్లు ఒకే రోజు జరగడం విశేషం.ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.."ప్రాచీన కాలం నుండి వైద్యుడిని దైవంతో సమానంగా చూసే సంస్కృతి మనది.ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించడమే మా లక్ష్యం.అనుభవజ్ఞులైన ఎం.ఎస్ సర్జన్లు,అనస్తీషియా నిపుణుల సమన్వయంతోనే ఈ విజయం సాధ్యమైంది.ప్రస్తుతం రోగులందరూ కోలుకుంటున్నారు"అని ధీమా వ్యక్తం చేశారు.వైద్యం కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా,టేకులపల్లిలోనే ఇలాంటి ఆధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రిమ్స్ ఆసుపత్రి యాజమాన్యాన్ని,వైద్య బృందాన్ని ఈ ప్రాంత ప్రజలు అభినందనలతో ముంచెత్తుతున్నారు

# శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మకు ఘన వీడ్కోలు పలికిన కలెక్టర్, పి ఓ





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంవత్సర కాలం పాటు శిక్షణ కలెక్టర్గా విధులు నిర్వహించిన సౌరబ్ శర్మ శిక్షణ పూర్తిచేసుకుని వెళ్తున్న సందర్భంగా గురువారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీవో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, శిక్షణ కాలంలో సౌరబ్ శర్మ పరిపాలనా పనితీరులో చూపిన నిబద్ధత, కృషి ప్రశంసనీయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం కనబరిచారని తెలిపారు. తాను కరీంనగర్ జిల్లా కలెక్టర్గా శిక్షణలో ఉన్న సమయంలో పొందిన అనుభవాలను పంచుకుంటూ, తన వద్ద పనిచేసిన అటెండర్ నుండి మర్యాద, గౌరవం వంటి విలువలను నేర్చుకున్నానని తెలిపారు.దివ్యాంగుల విద్యార్థుల కోసం పాఠశాల నిర్మాణానికి సౌరబ్ శర్మ రూపొందించిన ప్రత్యేక డిజైన్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని , ఆయన సృజనాత్మకతను అభినందించారు. ఐటిడిఏ పీవో రాహుల్ మాట్లాడుతూలి , వైవిధ్యమైన జిల్లాలో శిక్షణ పొందిన సౌరబ్ శర్మ ఎంతో అనుభవం సంతరించుకున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకుని ఢిల్లీ నీతి ఆయోగ్లో ఆరు నెలల శిక్షణ కోసం వెళ్తున్నారని చెప్పారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల్లోని పిల్లలకు పరీక్షలు నిర్వహించడంలో ఆయన ప్రత్యేక చొరవ తీసుకున్నారని వివరించారు. అలాగే, సికిల్ సెల్ అనీమియా పై ప్రత్యేక ప్రాజెక్ట్ రూపొందించి సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూ.. జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్, పూర్వ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మార్గదర్శకత్వం, అన్ని శాఖల అధికారుల సహకారంతోనే విజయవంతంగా శిక్షణ పూర్తి చేయగలిగానని తెలిపారు. ఈ జిల్లాలో శిక్షణ కాలంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలుసుకునే అవకాశం లభించిందని అన్నారు. సౌరబ్ శర్మ ఒక కష్టపడి పనిచేసే అధికారి అని, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వినయంతో వ్యవహరిస్తారని అధికారులు కొనియాడారు. భవిష్యత్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం అధికారులు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో మధు, సిపిఓ సంజీవరావు, ఏవో అనంత రామకృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమితి సింగారం గ్రామపంచాయతీలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ






**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,(మూర్తి)**

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక బుధవారం గ్రామసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడిన ఆయన, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితిని సమీక్షిస్తూ, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రజలే దిశానిర్దేశం చేయాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా సుసంపన్న గ్రామ నిర్మాణం సాధ్యం కాదని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాలు, సూచనలే అభివృద్ధికి మార్గదర్శకాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గ్రామంలో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలన్నారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ఎమ్మెల్యే ప్రతి దరఖాస్తును స్వీకరించి, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ జ్యోతి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ అరుంధతి, అగ్రికల్చర్ ఆఫీసర్ హారిక, ఎలక్ట్రికల్ ఏఈ లారెన్స్, ఐసీడీఎస్ సూపర్వైజర్ భద్రమ్మ, విద్యాశాఖ అధికారి నరసయ్య, సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, ఏపీఎం ఐకెపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, శివ సైదులు, దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు రహీం పాషా, మాదాటి రాజేష్, కొలపిన్ని మానస, కృష్ణవేణి, శ్రీదేవి, మంగతాయారు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మాజీ సర్పంచ్ కాటబోయిన నాగేశ్వరరావు, దొబ్బల వెంకటప్పయ్య, గణేష్ తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.అలాగే సిపిఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామసభలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.ఈ గ్రామసభ ప్రజాపాలనకు నూతన దిశానిర్దేశం చేసినదిగా, గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసినదిగా పేర్కొనవచ్చు.

నమస్తే భారత్
NAMASTHE BHARAT TELUGU DAILY



# RGIAలో పోయిన బంగారు గొలుసు లభ్యం ఎస్‌హెచ్‌ఓ ఎస్. కనకయ్య బృందం సత్వర స్పందన

**శంషాబాద్:** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో పోగొట్టుకున్న బంగారు గొలుసును పోలీసులు అతి తక్కువ సమయంలోనే గుర్తించి బాధితురాలికి అందజేశారు. ఎస్‌హెచ్‌ఓ ఎస్. కనకయ్య నేతృత్వంలోని పోలీస్ బృందం ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది.
వివరాల్లోకి వెళ్తే...విమానాశ్రయ డిపార్చర్ ప్రాంతంలో తన 5 గ్రాముల బంగారు గొలుసు పోయిందని బాధితురాలు డి. శిరీష ఆర్‌జీఐఏ పోలీస్ అవుట్‌పోస్ట్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదుపై ఎస్‌హెచ్‌ఓ ఎస్. కనకయ్య తక్షణమే స్పందించి కేసు నమోదు చేయడమే కాకుండా, ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు. విమానాశ్రయంలోని సీసీటీవీ (జజుం) దృశ్యా లను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, గొలుసు ఎక్కడ పడిపోయిందో ఖచ్చితంగా గుర్తిం చి దానిని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ఆ బంగారు గొలుసును బాధితురాలు శిరీషకు అప్పగించారు. ఆ గొలుసు తన భర్త ఇచ్చిన బహుమతి కావడంతో, అది తిరిగి దొరకడంపై ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి గొలుసును అప్పగించిన ఎస్‌హెచ్‌ఓ ఎస్. కనకయ్య మరియు హైదరాబాద్ పోలీసుల పనితీరును ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రయాణికుల భద్రత, వారి వస్తువుల రక్షణే తమ మొదటి ప్రాధాన్యతని ఎస్‌హెచ్‌ఓ పేర్కొన్నారు.




# కాళేశ్వరంపై తప్పుడు కూతలు కూసిన కేంద్ర జలశక్తి మంత్రి క్షమాపణ చెప్పాలి

**: కేఆర్ సురేష్‌రెడ్డి డిమాండ్**



హైదరాబాద్ : తెలంగాణకు జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు కూతలు కూసిన కేంద్ర జల్‌శక్తి మంత్రి వెంటనే క్షమా పణ చెప్పాలని బీఆర్‌ఎస్ రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డిడిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగి ంచాలని కోరారు. ఏపీ అమరావతి రాజధానికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడారు.తెలంగాణలో సాగు, తాగు నీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరి ంచేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వకున్నా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ గా నిలిపిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు కూతలు కూసిన కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. లేదంటే సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తామని హెచ్చరి ంచారు .తెలంగాణ పర్యాటకం కాళేశ్వరంలో లక్షా కోట్లు అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. కాళే శ్వరం ప్రాజెక్టుకు మూడు బ్యారేజ్‌లు, 15 రిజర్వాయర్లు, 15 వేల పైపులైన్లు, 25 టన్నెళు ఉన్నాయని వివరించారు.

# మందు బాబుల పండుగ, ఫుల్లు కిక్కు..

హైదరాబాద్ :మందు బాబులు పండుగ చేసుకున్నారు. లిక్కర్ సేల్స్ కొత్త రికార్డు నెలకొల్పాయి. ఎక్సైజ్ శాఖ ఆదాయం అంచనాలను మించింది. పం డుగలు.. ప్రత్యేక సందర్భాలు.. మారిన లిక్కర్ పాలసీ.. సవరణలు భారీగా లిక్కర్ ఆదాయాన్ని తెచ్చి పెట్టాయి. బ్రాండ్ల విషయంలోనూ ఎక్సైజ్ అధికారుల ప్రణాళికలు ఫలితాలను ఇచ్చాయి. దీంతో.. తెలంగాణ ఎక్సైజ్ శాఖ ఖజానాకు రూ.44,557 కోట్లు ఆదాయం సమ కూరింది.ఆదాయంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సరి కొత్త రికార్డు సృష్టించింది. శాఖ చరిత్రలోనే తొలిసారిగా ఆదాయం రూ.44,000 కోట్ల మార్కు దాటింది. 2025-26 ఆర్థిక సంవ త్సరంలో మద్యం అమ్మకాలు ఏకంగా రూ.4




0,209 కోట్లకు చేరాయి. ఈ అమ్మకాల ద్వారా ఎక్సైజ్ శాఖకు దాదాపు రూ.39,368 కోట్ల ఆదాయం సమకూరింది. ఇది కాక, మద్యం దుకాణాల ఫీజుల రూపంలో రూ.1,771 కోట్లు, బార్ల ద్వారా రూ.549 కోట్లు, కొత్త షా పుల కేటాయింపు లైసెన్స్ దరఖాస్తుల రూపంలో మరో రూ.2,869 కోట్లు సమకూరాయి. మొత్తంగా 2025-26లో ఎక్సైజ్ శాఖ ఖజానాకు రూ.44,557 కోట్లు ఆదాయం సమ కూరింది. ఏడేళ్ల కాలంలోనే ఆదాయం రెట్టింపు కావడం గమనార్హం. 2018-19లో రూ.2 0,859 కోట్లుగా ఉన్న ఆదాయం 2025-26 నాటికి రూ.44వేల కోట్లు దాటింది. 2024-25తో పోలిస్తే 2025-26లో మద్యం అమ్మ కాలు 7శాతం పెరిగాయి. 2024-25లో రూ.37,487కోట్ల అమ్మకాలు జరగ్గా 2025-26లో రూ.39,368 కోట్ల అమ్మకాలు జరి గాయి. అంటే అదనంగా దాదాపు రూ.2,722 కోట్లు సమకూరాయి.భారీగా ఆదాయం తెచ్చి పెట్టి న అమ్మకాలుకాగా, 2025-26లో 382 .91 లక్షల కేసుల మద్యం అమ్మకాలు జరగ్గా 2024-25లో 72.25 లక్షల కేసులు విక్రయించారు. బీరు అమ్మకాలు పరిశీలిస్తే.. 2024-25లో 536.13 లక్షల కేసులు అమ్ము డవ్వగా 2025-26లో 387.34 లక్షల కేసులు మాత్రమే అమ్ముడయ్యాయి. బీరు అమ్మకాలు 9 శాతం మేర తగ్గాయి. పంచాయతీ ఎన్నికలు, కన్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో 2025 డిసెంబరులో మద్యం ఏరులై పారింది. ఒక్క డిసెంబరులోనే రికార్డు స్థాయిలో రూ.5,051 కోట్ల అమ్మకాలు జరగ్గా.. వేసవి ప్రభావంతో మే నెలలో బీర్ల అమ్మకాలు పెరిగి రూ.3,561 కోట్లు వచ్చాయి. అత్యల్పంగా అక్టోబరులో రూ.2,709 కోట్లు వసూలయ్యాయి. జూన్‌లో రూ.3,273 కోట్లు, జూలైలో రూ.3,320కోట్లు, ఆగస్టులో రూ. 3,048కోట్లు, జరిగాయి.

# రూ.550 కోట్ల సైబర్ క్రైమ్ కేసులో ముగ్గురి అరెస్టు..



ఖమ్మం జిల్లా: సత్తుపల్లి సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యో గులను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ కేసులో సీఆర్‌వోలు ఓర్సు కృప, మంద శ్రీహ రిబాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సత్తుపల్లి సీఐ శ్రీహరి అరెస్టు చేశారు. ఈ కేసులో ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగ్ర పియ, చంద్రుగొండకు చెందిన బ్యాంక్ మేనేజర్ అఖిల్ అబ్దుల్ ఇప్పటికే అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే, విచారణ సందర్భంగా తాజాగా అరెస్టయిన ముగ్గురు నిందితులు వారికి సహకరించినట్లు తేలింది.
ఈ మేరకు ఓర్సు కృప, మంద శ్రీహరి బాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సీఐ శ్రీహరి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. కాగా, రూ.549.95 కోట్లు దోచుకున్న కేసులో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులంతా అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో చేతులు కలిపినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, బెట్టింగ్, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, క్రిప్టో కరెన్సీ వంటి మోస ాలకు నిందితులు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి 24 మందిపై కేసు నమోదు కాగా ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

# భారీగా పెరిగిన యూజర్ ఛార్జీలు, ఇక ఈ సేవలు మరింత భారం




హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్యుల పై ఈ నిర్ణయం భార ంగా మారనుంది. రాష్ట్రంలో మీ సేవ సర్వీస్ ఛార్జీలను భారీగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంది. మీ సేవ నిర్వహకుల నుంచి వచ్చిన డిమాండ్ల మేరకు ప్రభుత్వం ధరలను పెంచింది. వినియోగ ఛార్జీలు 50 శాతం పెంచింది. పెంచిన ఛార్జీలను ఏప్రిల్ 1 (బుధవారం) నుంచి అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసి ంది.తమకు వచ్చే కమిషన్‌ను పెంచాలని ప్రభు త్వాన్ని మీ సేవ నిర్వహకులు ఎప్పటినుంచో కోరుతున్నారు. కరెంట్, ఇంటర్నెట్, సిబ్బంది ఖర్చులు పెరిగిన క్రమంలో పెంచాలని కోరుతున్నారు. దీంతో ప్రభుత్వం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇన్ కమ్ సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికేట్ గతంలో రూ.45 నుంచి రూ. 55 వరకు ఉండగా.. ఇప్పుడు రూ.80కి పెరిగి ంది. ఇక స్థానిక ధృవీకరణ పత్రంకు రూ.80కి పెరిగింది. ఇక డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్‌కు గతంలో రూ.40 నుంచి రూ.45 వరకు ఉండగా.. ఇప్పుడు రూ.62కి చేరుకుంది. గత ంలో కనిష్టంగా ఉన్న రూ.35 సర్వీస్ ఛార్జీ లను ఇప్పుడు రూ.62కి పెంచారు. ఏ కేటగిరీ సర్టి ఫికెట్ ప్రింట్ వంటి వాటికి రూ.62 వసూలు చేయనున్నారు.

# చర్లపల్లి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా ఇక ఈ రైళ్లు ..

చర్లపల్లి:వేసవి సందర్భంగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా రైళ్లన్నీ ప్రయాణికులతో కిక్కిరిసి పోతున్నాయి. అసలే వేసవి ఉక్కపోత, మరోవైపు రైళ్లలో రద్దీ ప్రయాణికుల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి నుంచి వివిధ ప్రాం తాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. ఇదే క్రమంలో చర్లపల్లి నుంచి ఒడిశాలోని షాలిమార్ కు ప్రత్యేక రైళ్లను నడపాలని అధికా రులు నిర్ణయించారు. వీటికి సంబం ధించి వివరాలను విడుదల చేశారు.
ఈ నెల 4వ తేదీ నుంచి జూన్ 27 వరకూ చర్లపల్లి-షాలిమార్ మధ్య ప్రత్యేక రైళ్లు నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ఇందులో భాగంగా చర్లపల్లి నుంచి షాలిమార్ కు ఈ నెల 4వ తేదీ నుంచి జూన్ 27 వరకూ ప్రత్యేక రైళ్లు ( రైలు నంబర్ 08046 ) నడపనున్నారు. ఈ రైళ్లు ఉదయం 6.55కు చర్లపల్లిలో బయలుదేరి తెలుగు రాష్ట్రాల మీదుగా మరుసటి రోజు ఉదయం 11.15కు ఒడిశాలోని షాలిమార్ కు చేరుకుంటాయి.
అలాగే షాలిమార్ నుంచి అర్ధరాత్రి 12.30కు బయలుదేరే ప్రత్యేక రైళ్లు (రైలు నంబర్ 08045) తర్వాతి రోజు తెల్లవారు జామున 4.30కు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు ఈ నెల 3వ తేదీ నుంచి జూన్ 26వ తేదీ వరకూ ఈ ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యేక రైళ్లకు రెండు వైపులా తెలు గురాష్ట్రాల్లో కాజీపేట, వరంగల్, మహ బూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్ లలో హాల్ట్ లు ఇచ్చారు.
అలాగే వీటిలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు ఉంటాయి.




# ప్రేమ వివాహం.. నెలరోజులకే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సూసైడ్



హైదరాబాద్, ఏప్రిల్ 2: మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవవధువు ఆత్మహత్య కలకలం రేపుతోంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న నెల రోజులకే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మ రణా నికి పాల్పడింది. 2020లో సోషల్ మీడియా ద్వారా బీహార్‌కు చెందిన ఇషికా యాదవ్, మధ్యప్రదేశ్‌కు చెందిన నీరాజ్ బన్సల్‌కు పరి చయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మా రడంతో ఫిబ్రవరి 20, 2026న పెద్దల సమ క్షంలో ఇరువురూ వివాహం చేసుకున్నారు.
మియాపూర్‌లోని మక్త మహబూబ్‌పేట్‌లోనీ ఓ అపార్ట్‌మెంట్‌లో ఇషిక, నీరజ్ నివాస ముం టున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ భార్యా భర్తలు ఇద్దరూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా అదనపు కట్నం విషయంలో ఇరువురి మధ్య గొడవలు జరిగినట్లు తెలుస్తోంది. భర్త వేధింపులు తట్టుకోలేక తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఇషిక ఆత్మహత్య చేసుకుంది. భర్త ఇచ్చిన సమా చార ంతో మియాపూర్ పోలీసులు ఘటనా స్థలికి చేరు కున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మియాపూర్ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎన్నికల వేళ..ఐప్యాక్ పై ఈడీ భారీ రెయిడ్స్: హైదరాబాద్ సహా

హైదరాబాద్ :నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఏప్రిల్ 9వ తేదీన కేరళ, అదే నెల 23వ తేదీన తమి ళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరుగను న్నాయి. ఒకేదశలో ఇవి ముగుస్తాయి. మే 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఈ వివరాలను కేంద్ర ఎని కల కమిషన్ ప్రకటించింది. ఎన్నికలు ఎదుర్కొ ంటోన్న నాలుగు రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ కూడా ఉంది.ఈ పరిస్థితుల మధ్య ప్రముఖ ఎన్నికల సర్వే సంస్థ, వ్యూహాల రూపకర్త ఇండి యన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు భారీ షాక్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో ఆ సంస్థకు గల కార్యాలయాలపై మెరుపుదాడులు నిర్వహించారు. నేడు ఢిల్లీ, బెంగళూరు, హైద రాబాద్‌లలో ఈ దాడులు ఏకకాలంగా జరి గాయి. ఈ సందర్భంగా కొన్ని కీలక డాక్యు మెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. మనీ లాండరింగ్, హవాలా కార్యకలాపాలను నిర్వహిస్తోందనే కారణంతో దాడుల జరిగి నట్లుగా చెబుతున్నారు. గతంలో కూడా ఐప్యాక్ కు సంబంధించిన కొన్ని కార్యా లయా ల్లో తనిఖీలు సాగాయి. తాజా దాడులు వీటికి కొనసాగింపుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఐప్యాక్.. పశ్చిమ బెంగాల్ లో విస్తృతంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ తో సన్నిహితంగా పని




చేస్తోంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ గెలుపు కోసం అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు రూపొందిస్తోంది.ప్రచారం ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఐప్యాక్ పై ఈడీ తాజా దాడులు నిర్వహించడం చర్చనీయాంశమైంది. దర్యాప్తులో భాగంగా బెంగళూరులో ఐప్యాక్ డైరెక్టర్ రిషి రాజ్ సింగ్ కు చెందిన నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో ఈడీ తనిఖీలు నిర్వహించినట్లు ఇండియాటుడే పేర్కొంది. గత జనవరిలో కోల్‌కతాలో ఐప్యాక్ కార్యాల యం లోనూ ఈ సోదాలు జరిగాయి.
గత దాడుల సమయంలో మమతా బెనర్జీ, టీఎంసీ నాయకులు ఐ-ప్యాక్ సాల్ట్ లేక్ కార్యా లయంలో సోదాలను అడ్డుకున్నారని ఈడీ ఆరోపించింది. కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను తొలగించారని పేర్కొంది. వీటిని మమత బెనర్జీ తోసివుచ్చారు. ఈడీ తన పరిధిని అతిక్రమించిందని విమర్శించారు. 20 22 అందాయనేది ఈడీ ఆరోపణ.

# కొత్త పెన్షన్ల కోసం భారీగా దరఖాస్తులు

హైదరాబాద్ :కొత్త పెన్షన్ల కోసం వేచి చూస్తున్న వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. బడ్జెట్ లో చేసిన ప్రకటనకు అనుగుణంగా కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియ పైన కసరత్తు మొదలు పెట్టింది. చాలా కాలంగా రాష్ట్రంలో కొత్త పెన్షన్ల కోసం పెద్ద సంఖ్యలో లబ్దిదారులు వేచి చూస్తున్నారు. కాగా, 2026-27 ఆర్థిక సంవ త్సరంలో కొత్త గా రెండు లక్షల మందికి పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో.. ఇప్పుడు వీరికి అమలు విషయం పైన తాజ ాగా కీలక నిర్ణయం తీసుకున్నారు.
కొత్త పెన్షన్ల మంజూరు పై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. త్వరలో రెండు లక్షల మందికి



చేయూత పింఛన్లను పంపిణీ చేసేందుకు మా ర్గదర్శకాలు ఖరారయ్యాయి. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 2 లక్షల మందికి చేయూత పథకం ద్వారా నెలనెలా పింఛన్లను అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా లక్ష మందికి పింఛన్లను మం జూరు చేశామని, వచ్చే ఆర్థిక సంవత్సరం లో రెండు లక్షల పింఛన్లను కొత్తగా జారీ చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో భట్టి వెల్లడించారు. ఇప్పటికే బడ్జెట్‌లో వీటిని నిధులను కూడా కేటాయించి నట్లు వివరించారు. తాజాగా అసెంబ్లీలోనూ కొత్త పెన్షన్ల పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. పిం ఛన్లను తొలగిస్తున్నట్లు వస్తున్న ఆరో పణలపై కూడా క్లారిటీ ఇచ్చారు. కేవలం అన ర్హులు, మరణించినవారి పేర్లను మాత్రమే తొలగిస్తున్నామని ప్రభుత్వం వెల్లడించింది. భారీగా దరఖాస్తులు.. రెండు లక్షల మందికి మంజూరుకాగా, కొత్త పెన్షన్ల కోసం దాదాపు 12 లక్షల మంది వేచి చూస్తున్నారు. గత నెల 20 నుంచి ప్రజావాణి, ఇతర వేదికల ద్వారా పెద్ద సంఖ్యలో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు ప్రభుత్వానికి అందుతున్నాయి. గ్రామసభల్లోనూ భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు దాదాపు 12 లక్షలు ఉం డగా.. వీరిలో రెండు లక్షల మందిని ఎంపిక చేయటం అధికార యంత్రాంగానికి సవాల్ గా మారుతోంది. వృద్ధాప్య పెన్షన్ల కోసమే నాలుగు లక్షల మంది దరఖాస్తు చేసారు. దీంతో.. వీటిని వడ పోత కార్యక్రమం ప్రారంభించారు.

# ఆస్తిలో హక్కే కాదు.. తల్లిదండ్రుల సంరక్షణలోనూ కుమార్తెలకు సమాన బాధ్యత

సూర్యాపేట:తల్లిదండ్రుల ఆస్తిలో హక్కులు కోరే కుమార్తెలు వారి సంరక్షణ బాధ్యతను కూడా సమానంగా తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సూర్యాపేట జిల్లాకు చెందిన ఓ వృద్ధురాలు తన కుమారుడి నిర్లక్ష్యంపై దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి ఈ విధంగా వ్యాఖ్యనించారు. ఆస్తి వివాదాల్లో పిల్లలను ఇంటి నుంచి గెంటివేయడం చివరి ప్రయత్నం కావాలని.. అలాగే కుమార్తెలు ఆస్తితో పాటు బాధ్యతను పంచుకోవాలని కోర్టు సూచించింది.తల్లిదండ్రుల ఆస్తిలో సమాన హక్కులు కోరుకుంటున్న కుమార్తెలు..



వృద్ధాప్యంలో వారిని సంరక్షించే బాధ్యతను కూడా సమానంగా తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆస్తి హక్కులతో పాటు బాధ్యతలను కూడా విస్మరించకూడదని స్పష్టం చేసింది.

## హైదరాబాద్ మాదిరే అమరావతిని చంద్రబాబు అభివృద్ధి చేస్తారు..



**అమరావతి** :ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ మూజువాణి ఓ టుతో ఆమోదం తెలిపింది. ఇప్పటికే లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లు.. ఇక రాష్ట్రపతి సం తకంతో చట్టంగా మారనుంది. చర్చలో పా ల్గొన్న ఆర్. కృష్ణయ్య అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా చంద్రబాబు తీర్చిదిద్దుతారని కొని యాడారు. మరో ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ.. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా కేంద్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏపీ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో బిల్లును ఎగువ సభ ఆమోదించింది. అమరావతి చట్టబద్ధత బి ల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం రాజ్యసభ కూడా ఆమోదం తెలిపింది.

## అమరావతి గొంతుకనవుతా.. సాయిరెడ్డి బిగ్ ట్విస్ట్..

**అమరావతి** :ఏపీ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంట్ లో రాష్ట్ర విభజన చట్టాన్ని సవరించే ప్రక్రియ కొనసాగుతోంది. నిన్న లోక్ సభలో అమరావతి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిన కేంద్రం.. ఇవాళ రాజ్యసభలోనూ ఈ తంతును పూర్తి చేస్తోంది. అనంతరం రాష్ట్రపతి ఆమో దంతో అమరావతి శాశ్వత రాజధానిగా మారేం దుకు మార్గం సుగమం కానుంది. ఈ నేప థ్యంలో అమరావతి బిల్లును వైసీపీ లోక్ సభ, రాజ్యసభలోనూ వ్యతిరేకిస్తూ వాకౌట్ చేసింది. అదే సమయంలో పార్టీ మాజీ ఎంపీ విజ యసాయిరెడ్డి కూడా ఈ బిల్లుపై స్పందిం



చారు.. అమరావతి బిల్లును పార్లమెంట్ ఆమోదిస్తున్న నేపథ్యంలో వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఆయన.. అమరావతిని రాజధానిగా ప్రకటి ంచే ం దుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టానికి చేసే సవరణ రాజకీయ చర్చకు ముగింపు పలకవచ్చని అభిప్రాయపడ్డాహరు. సమాజ ంలోని అన్ని వర్గాల కోసం ఉద్దేశించిన, అందరి కోసం నిర్మించబడిన, ఉత్తమ మెట్రో నగరాలతో పోటీపడగల నిజమైన సామాజిక న్యాయ ప్రతినిధి అయిన సమ్మిళిత రాజధాని ఏపీకి నిస్సందేహంగా అవసరమన్నారు.కానీ రైతుల హక్కులు, రైతులకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన ప్లాట్ల పంపిణీ, రైతులకు వార్షిక కౌలు చెల్లింపు, మధ్యవర్తులకు కాకుండా అసలు హక్కుదారులకే నష్టపరిహారం, భూసేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం, దళి తులు, పేదలు, అణగారిన వర్గాలకు రద్దు చేయ బడిన రూ. 50,000 పట్టాలను పునరు ద్ధరించడం, క్షేత్రస్థాయి మౌలిక సదుపాయాలు, ఉద్యోగాల కల్పన వంటి కీలక సమస్యలను పరిష్కరించినప్పుడే న్యాయం జరిగినట్లుగా భావి ంచవచ్చని సాయిరెడ్డి తెలిపారు. ఈ విష యంలో అన్యాయానికి గురైన వారి గొంతుకను తాను వినిపిస్తూనే ఉంటానన్నారు. మొత్తానికి వైసీపీ ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకించినా, సా యిరెడ్డి మాత్రం బిల్లును సమర్థిస్తూనే బాధితుల తరఫున గొంతు వినిపిస్తానని చెప్పడం విశేషం. మరో ట్వీట్ లో.. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆంధ్రప్రదేశ్ రాజధాని బిల్లు ను ఆమోదించిన కేంద్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఈ సారి ‘తల్లికి వందనం’ అమలు అప్పుడే చంద్రబాబు కీలక ప్రకటన




**అమరావతి** :ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ లో తల్లికి వందనం పై స్పష్టత ఇచ్చారు. ఈ సారి పథకం అమలు ఎప్పుడనేది సీఎం వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గత ఏడాది అర్హత పొందిన తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం ద్వారా ప్రభుత్వం రూ 13 వేలు జమ చేసింది. గతంలో కుటుంబంలో ఒకరికే అనే నిబంధన తెలిగించింది. కాగా, ఈ ఏడాది తల్లికి వందనం పథకం మరి కొంత మందికి విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది .ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం పై నెల్లూరు సభలో ప్రకటన చేసారు. జూన్‌లో తల్లికి వందనం ఇస్తామని వెల్లడించారు. వేసవి సెలవుల తరువాత జూన్ 12వ తేదీ నుంచి తిరిగి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశా లలు ప్రారంభం కానున్నాయి. గత ఏడాది తరహాలోనే ప్రారంభం తేదీనే తల్లికి వందనం నిధుల జమ దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రకటన ద్వారా.. ఈ సారి నిధుల జమ పైన స్పష్టత వచ్చింది. ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ రూ. 15 వేల చొప్పున తల్లికి వందనం కింద తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. గత ఏడాది తల్లికి వందనం పథకం కింద రాష్ట్రంలో 67,01, 653 మంది విద్యార్థులకు రూ. 8,454 కోట్ల మేర సాయం అందించారు. వైసీపీ హయా ంలో 52శాతం మంది విద్యార్థులకు ఇస్తే.. ప్రజా ప్రభుత్వంలో 84.27 శాతం మందికి అంద చేసినట్లు గతంలో విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రకటించారు. ఈ పథకం మరింత మందికి అమలుఅదే సమయంలో అర్హులందరికీ సాయం అందించాలనేది ప్రజా ప్రభుత్వ నిర్ణయంగా లోకేష్ చెప్పుకొచ్చారు. కాగా, కొంతమందికి పాక్షిక సాయం అందించారనే విషయంలో.. సోషల్ వెల్ఫేర్ విభాగంలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తు ందని.. రెండూ కలిసికట్టుగా అందిసు_న్నావ ని... గ్యాప్ ఏమైనా ఉంటే వివరాలు ఇవ్వా లని కోరారు. కాగా.. పారిశుద్ధ్య కార్మి కులందరికీ తల్లికి వందనం వర్తించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. కాగా.. అర్హత ఉండీ పథకం అందని వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపడుతోంది. అదే విధంగా కొత్త బడుల్లో చేరే వారి వివరాల నమోదు పూర్తి చేసి.. నివేదిక వచ్చిన తరువాత వారికి పథకం అమలు చేసే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఏపీలో ట్రావెల్స్ బస్సులకు ఊరట.. ట్యాక్స్ రూ.4వేల నుంచి రూ.2,500కు తగ్గింపు.. మంత్రి కీలక ప్రకటన



**అమరావతి** :ఏపీ ప్రభుత్వం ట్రావెల్స్ బస్సుల యజమానులకు బంపరాఫర్ ప్రకటించింది. ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న బస్సుల్ని ఏపీకి బదిలీ చేసుకునేందుకు ప్రోత్సహిస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ట్రావెల్స్ బస్సులకు సంబంధించి సీటుకు త్రైమాసికానికి రూ. 4 వేలుగా ఉన్న పన్నును రూ. 2,500కి తగ్గించనున్నామన్నారు. ఈ మేరకు ఇతర రాష్ట్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న బస్సుల్ని ఏపీలో రీ రిజిస్ట్రేషన్ చేసు కోవాని యజమానుల్ని కోరారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా రామాపురం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి రవాణాశాఖ అధికారులతో కలిసి ఆల్ ఇండియా టూరిస్ట్ బస్సుల యజమానుల సంఘంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం పన్ను తగ్గిస్తే బస్సుల యజమానులతో పాటుగా ప్రయా ణికులు లబ్ధి పొందుతారన్నారు మంత్రి రాం ప్రసాద్ రెడ్డి. అలాగే ప్రయాణికుల భద్రతా ప్రమాణాలను చేయిస్తామన్నారు.

## అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుకు
### రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదం



**అమరావతి** : అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది . గురువారం మధ్యాహ్నం ప్రారంభమైన సమావేశంలో అమరావతి బిల్లుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానం దరా య్ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సంద ర్భంగా జరిగిన చర్చలో టీడీపీ, బీజేపీ, శివసేన, కాంగ్రెస్ ,ఆప్, జేడీయూ, బీఆర్ఎస్ తదితర పార్టీలకు చెందిన సభ్యులు సంపూర్ణ మద్దతు తెలిపారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన చర్చల అనంతరం రాజ్యసభ చైర్మన్ , భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ బిల్లుకు మెజారిటీ సభ్యుల తీర్మానం మేరకు బిల్లుకు ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటిం చారు. అనంతరం ఏపీ ప్రజలకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు.

వైసీపీ తరుపున వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం అమరావతి పేరిట డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాజధాని అభివృద్ధికి ఇప్పటికే 50 వేల ఎకరాలు సేకరించగా లక్ష కోట్ల రూపా యలు ఖర్చు చేసే ఆలోచన చేస్తున్నారని తెలిపారు. మరో 50 వేల ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చారని ఇందుకు మరో లక్ష కోట్లు అవసరమని , ఇంత పెద్ద ఎత్తున నిధుల సమీకరణ సాధ్యమయ్యే పనేనా అంటూ అనువ ానాలు వ్యక్తం చేశారు. బిల్లును వ్యతిరేకిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## రాజ్యసభలో అమరావతి బిల్లుపై రూటు మార్చిన వైసీపీ, అనూహ్య డిమాండ్

**అమరావతి** :అమరావతి కేంద్రంగా పార్లమెంట్ లో కీలక పరిణామాలు చోటు చేసుకు ంటు న్నాయి. లోక్ సభలో ఏపీ రాజధానిగా అమం వతికి చట్ట బద్దత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందటంతో.. ఈ రోజు రాజ్య సభలో ప్రవేశ పెట్టారు. కాం గ్రెస్ నుంచి రేణుకా చౌదరి అమరావతి రైతు లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బిల్లుకు మద్దతు ప్రకటి ంచారు. ఆప్ సైతం అమరావతి బిల్లు కు మద్దతు ఇచ్చింది. లోక్ సభలో కొన్ని డిమాండ్లు చేస్తూ.. బిల్లు స్వరూపం పైన అభ్యంతరం వ్య క్తం వాకౌట్ చేసిన వైసీపీ రాజ్యసభలో రూటు మా ర్చింది. కొత్త డిమాండ్ తెర పైకి తీసుకొచ్చింది. అమరాతి చట్టబద్ధత



బిల్లుపై రాజ్యసభలో చర్చ కొనసాగుతోంది. లోక్‌సభలో వ్యతిరేకించిన విధంగానే రాజ్యసభలోనూ ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. చర్చలో భాగ ంగా వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మళ్లీ తెర పైకి ప్రత్యేక హోదా డిమాండ్ తీసుకొచ్చారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై బిల్లులో లేదన్నారు. అమరావతిలో ఒక్క శాశ్వత నిర్మాణమైనా జరగలేదని తెలిపారు. రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో స్పష్టత లేదన్నారు. రాజ్యాంగంలో రాజధాని అంశం ఎక్కడ ఉందని ఎంపీ ప్రశ్నించారు. అనేక అంశాలపై బిల్లులో క్లారిటీ లేదన్నారు. అమరావతిని వైసీపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని సుబ్బారెడ్డి తెలిపారు. రైతుల నుంచి 50 వేల ఎకరాలు సేకరించార ని.. ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి జరగ లేద న్నారు. మౌలిక వసతులకే రూ. 2 లక్షల కోట్లు అం టున్నారని తెలిపారు. రెండేళ్లలోనే రూ. 3.40 లక్షల కోట్ల అప్పు చేశారని.. ఇలాగే కొనసాగితే రూ. 14 లక్షల కోట్లకు అప్పు చేరుతుందని చెప్పుకొచ్చారు. అమరావతి అతిపెద్ద కుంభకోణమని ఆరోపించారు. ఆ వెంటనే బిల్లును వ్యతిరేకిస్తూ వైసీపీ రాజ్యసభ నుంచి వాకౌట్ చేసింది. ఇక, ఇదే బిల్లు పైన కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి కీలక వ్యాఖ్యలు చేసారు. ఏపీ రాజధాని బిల్లు రైతుల విజ యమని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో రైతులు, మహిళలను తీవ్రంగా హింసించారని ఆవే దన వ్యక్తం చేసారు. ఎంత మంది వేధిం చినా రైతులు నిరసనలు ఆపలేదని ఆమె అన్నా రు. ఇది అమరావతి రైతుల విజయమని చెప్పు కొచ్చారు. ఏపీ రాజధానిపై 12 ఏళ్లుగా అస్ప ష్టత ఉందన్నారు.

# స్పెషల్ ఆఫర్ అరకు, విశాఖ టూర్ స్పెషల్.. ప్యాకేజీ ఇలా

**అమరావతి** :వేసవి వేళ స్పెషల్ ప్యాకేజీలను ప్రకటించింది. వేసవిలో ప్రకృతి, పర్యాటక ప్రేమికులు ఎంతగానో ఈ రెండు ప్రాంతాలకు టూర్ ఖరారు చేసింది. మూడు రోజుల పాటు ఈ రెండు ప్రాంతాల్లో పర్యటిం చే విధంగా షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఈ మేరకు ధరలను ప్రకటించారు. విశాఖ సముద్రతీరంతో పాటుగా అరకులో ప్రకృతి సోయగాలను వీక్షిం చేలా ఈ సరి కొత్త టూర్ ప్లాన్ ఆఫర్ చేస్తోంది. ఇందు కోసం పూర్తి వివరాలను అధికారులు వెల్లడించారు.వరుసగా ప్రత్యేక ప్యాకే జీలను ప్రకటిస్తోంది. విశాఖలోని ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి ఈ ప్యాకేజీల్లో భా గంగా పికప్ పాయింట్లను ఏర్పాటు చేసారు. పికప్ చేసుకున్నవారిని హోటల్ కు తీసుకెళ్లి.. లంచ్ తరువాత టూర్ ప్రారం భిస్తారు. ముందుగా తోట్ల కొండ, బుద్దిస్ట్ కాం ప్లెక్స్, కైలాస గిరి, రిషికొండ బీచ్ సంద ర్శించి.. తిరిగి హెటల్ కు తీసుకెళ్తారు. అక్కడే రాత్రి భోజనం ఉంటుంది. ఇక, రెండో రోజు ఉదయం 8 గంటలకు అరకు టూర్ ప్రార ంభం అవుతుంది. పద్మాపురం గార్డెన్స్, ట్రైబర్ మ్యూజియం, అనంతగిరి కాఫీ ప్లాంటేషన్, గాలి కొండ వ్యూ పాయింట్, చివరగా బొర్రా గుహలు వీక్షించి విశాఖపట్నం బయల్దే రుతా రు. రాత్రి అక్కడే భోజనం, బస ఉంటుంది. కాగా, ఇక.. మూడో రోజు ఉదయం అల్పా హారం తరువాత సబ్ మెరైన్ మ్యూజియం సందర్శనకు వెళ్తారు. రామానాయుడు ఫిల్మ్ స్టూడియో, బీచ్ రోడ్ మీదుగా తిరిగి ఎయిర్



పోర్టు, బస్టాండ్ రైల్వే స్టేషన్ చేరుకోవడంతో యాత్ర ముగుస్తుంది.

కాగా, ఈ టూర్ నిత్యం అందుబాటులో ఉంటుంది. ఇక.. ఈ ప్యాకేజీ కోసం సింగిల్ ఆక్యుపెన్సీ రూ. 20,035, డబల్ ఆక్యుపెన్సీ రూ .10,860, ట్రిబుల్ ఆక్యుపెన్సీ రూ. 8,450, కాగా, చైల్డ్ విత్ బెడ్ రూ. 6,220, చైల్డ్ వితౌట్ బెడ్ రూ. 3770 చార్జి ఉంటుంది. నలుగురు నుంచి ఆరుగురు బుక్ చేసుకుంటే కంఫర్ట్ క్లాస్ డబల్ ఆక్యుపెన్సీ రూ. 9800, ట్రిబుల్ ఆక్యుపెన్సీ రూ. 9095 కాగా, చైల్డ్ విత్ బెడ్ రూ. 6865, చైల్డ్ వితౌట్ బెడ్ రూ. 6290గా అధికారులు వెల్లడించారు. అదే విధంగా ఏడు నుంచి పది మంది బుక్ చేస్తే కంఫర్ట్ క్లాస్ డబల్ ఆక్యుపెన్సీ రూ. 9220, ట్రిబుల్ ఆక్యుపెన్సీ రూ. 8515 కాగా, చైల్డ్ విత్ బెడ్ రూ. 6285, చైల్డ్ వితౌట్ బెడ్ రూ. 5710 ఉంటుంది. యాత్ర ప్రారంభానికి 15రోజుల సమయం మాత్రమే ఉంటే ఒక్కొక్కరికి తీసుకుంటారు.

## స్కూల్ విద్యార్థులకు డ్రై రేషన్.. వేసవి సెలవుల్లో బియ్యం, గుడ్లు, చిక్కీలు.. 51 మండలాల్లో మాత్రమే



**అమరావతి** :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరవు మండలాల్లో విద్యార్థులకు తీపికబురు చెప్పింది. వేసవి సెలవుల్లో కూడా విద్యార్థులకు డ్రై రేషన్ పంపి ణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా కరవు మండలాల్లో విద్యార్థులు పోష కాహారం అందించి, వారి ఆకలి తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రంలోని ప్రకాశం, అనంతపురం, శ్రీ సత్య సాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని 51 కరవు మండలాలను గుర్తించగా.. అక్కడ విద్యార్థులకు డ్రై రేషన్ పంపిణీ చేస్తారు. 2వ తరగతి నుంచి 9వ తరగతి పూర్తి చేసుకుని పదో తరగతికి వచ్చిన విద్యార్థులకు ఈ డ్రై రేషన్ అందజేస్తారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 4 కిలోలు బియ్యం.. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు 6 కిలోల బియ్యంతో పాటుగా 35 గుడ్లు, 21 చిక్కీలు పంపిణీ చేస్తారు. కరవు మండలాల్లో ఈ డ్రై రేషన్ పంపిణీకి సంబంధించి ఎలాంటి అవకతవకలు జరగకుండా మరో కీలక నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. డ్రై రేషన్ తీసుకునేప్పుడు విద్యార్థి, తల్లిదండ్రుల సమక్షంలో ఆధార్ బయోమెట్రిక్ ద్వారా ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ రేషన్ పంపిణీకి సంబంధించిన వివరాలను యాప్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తారు. ఈ నెల ఆరో తేదీలోగా ఈ పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కోడిగుడ్లు, చిక్కీలు సిద్ధం చేయగా.. పౌరసరఫరాలశాఖ ద్వారా బియ్యం సరఫరా చేయనున్నారు. కరవు మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ డ్రై రేషన్ పంపిణీ చేయనున్నారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ఎంఈవోలు, హెడ్‌మాస్టర్లకు మార్గ దర్శకాలు జారీ చేసింది. విద్యార్థుల తల్లిదం డ్రులు, విద్యార్థులు సూచిస్తున్నారు.

## మార్కాపురం బస్సు ప్రమాదం.. విచారణలో కీలక విషయాలు, ఓనర్ కక్కుర్తి వల్లే ఘోరం

**మార్కాపురం** :మార్కాపురం బస్సు ప్రమాదంలో 14 మంది మృతికి ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని తేలింది. కండిషన్ లేని బస్సును లైసెన్స్ లేని క్లీనర్‌తో నడిపించడం వల్ల ఈ ఘోరం జరిగిందని పోలీసుల విచా రణలో గుర్తించారు. బస్సు మూడుసార్లు ఆగి పోయినా.. యజమాని స్పందించకపోవడం, ప్రమాదం తర్వాత తానే నడిపానని అబద్ధం చెప్పడం విచారణలో వెల్లడైంది. డ్రైవర్‌కు లైసెన్స్ లేకపోవడంతో ఇన్సూరెన్స్ రాదన్న బీమా సంస్థల ప్రకటనతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఏపీలోని మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ప్రమాదానికి ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం అడ్డగోలు నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. బస్సు కండిషన్ సరిగ్గా లేదని తెలిసినా.. ఓనర్ కక్కుర్తి, లాభాపేక్షతో



లైసెన్స్ లేని వ్యక్తితో బస్సు నడిపించి 14 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్నట్లు పోలీసులు గుర్తించారు. నిబం ధనలను తుంగలో తొక్కి ప్రయాణికుల ప్రాణా లతో చెలగాటమాడిన ట్రావెల్స్ యజమానిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. జగిత్యాల జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురానికి బయల్దేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మార్చి 27న తెల్లవారుజాము సమయంలో ప్రమాదానికి గురైంది.

## ఏపీ ఎన్నికల్లో భారీ అక్రమాలు అర్ధరాత్రి 3500 బూత్ లలో పరకాల మరో సంచలనం..

**అమరావతి** :ఏపీలో 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఎప్పటి నుంచో ఆరోపిస్తున్న సామాజిక వేత్త, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భర్త పర కాల ప్రభాకర్ తాజాగా మరో సంచలనం రేపారు. పోలింగ్ చోటు చోటు చేసుకున్న అక్ర మాలను గణాంకాలతో సహా బయట పెట్టారు. ముఖ్యంగా ఆ రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా జరిగిన భారీ పోలింగ్ తో పాటు ఓటు నమోదుకు పట్టిన సమయం వంటి వివరాలను ఆయన ఢిల్లీలో తాజాగా వెల్లడించారు. రాష్ట్రంలో గత ఎన్నికల్లో పోలింగ్ రోజు అర్ధరాత్రి తర్వాత అసాధారణ రీతిలో దాదాపు 17 లక్షల ఓట్లు నమోదయ్యాయని, ముఖ్యంగా ఆరు సెకన్లలోపే ప్రతీ ఓటూ పోలైనట్లు పరకాల ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు 3,500 బూత్‌లలో తెల్లవారుజామున 2 గంటల వరకు పోలింగ్ కొనసాగిందని ఆయన వెల్లడించారు. రాత్రి 11.45 గంటల నుండి తెల్లవారుజామున 2 గంటల మధ్య మొత్తం ఓట్లలో సుమారు 4.16% పోలయ్యాయని, ఈ గణాంకాలు ఆందోళనకరమైన చిత్రాన్ని ఆవిష్కరిస్తున్నాయని ప్రభాకర్ పేర్కొన్నారు. రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజామున 2 గంటల మధ్య దాదాపు 52 లక్షల ఓట్లు నమోదయ్యాయని పరకాల తెలిపారు. కేవలం అర్ధరాత్రి తర్వాతే 17 లక్షలకు పైగా ఓట్లు పోలయ్యాయన్నారు. అర్ధరాత్రి తర్వాత ప్రతి 20 సెకన్లకు ఒక ఓటు పోలవడం అత్యంత ఆశ్చర్యకరమైన విషయమ న్నారు. ఈవీఎంలు రీసెట్ అవ్వడానికి 14 సెకన్లు పడుతుంటే, అంత తక్కువ



సమయంలో ఓట్లు ఎలా పోలయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఆ సమయంలో ఒక ఓటరు వాస్తవంగా లోపలికి వెళ్లి, ఓటు వేసి, బయటకు రావడం సాధ్యమేనా?” అని ప్రభాకర్ ప్రశ్నించారు. రాత్రి 8 గంటల తర్వాత “ఏదో అసాధారణమైనది” జరిగిందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి 175 సీట్లకు గానూ 164 సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో కేవలం టీడీపీ 135 సీట్లు గెల్చు కుంది. జనసేనకు 21, బీజేపీకి 8 సీట్లు దక్కా యి. ఈ ఎన్నికలపై విపక్ష వైసీపీ ఎప్పటి నుం చో అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఓటింగ్ శాతం గణాంకాలపై కోర్టుకు కూడా వెళ్లింది. 2024 మే 13న సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిన తర్వాత ఎన్నికల ప్రధానా ధికారి 68.04% ఓట్లు పోలయ్యాయని ప్రకటి ంచారు, రాత్రి 8 గంటలకు ఈసీ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఓటింగ్ శాతం 68. 12%గా ఉందని తెలిపింది. రాత్రి 11.45 గంటలకు ఈసీ ఓటింగ్ శాతాన్ని నాలుగు 81.79%గా ఉంది.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఎస్సీ కోటాలో ఆ మతస్థుల వారికే పోటీపడే అవకాశం ఇవ్వాలి.. మద్రాసు హైకోర్టులో పిల్ దాఖలు



చెన్నై: హిందువులు, బౌద్ధులు, సిక్కు మతసులకు మాత్రమే ఎస్సీ కోటా వర్తిస్తుందని ఇటీవల సుప్రీంకోర్టు ఓ తీర్పు సందర్భంగా క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ మద్రాసు హైకోర్టులో ఓ పిల్ దాఖలైంది. తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్ స్థానాల్లో కేవలం ఆ మూడు మతస్థుల వారికే పోటీపడే ఛాన్సు ఇవ్వాలని పిల్‌లో కోరారు. తమిళనా డులో మొత్తం 44 ఎస్సీ రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. అయితే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న సమయంలో రిటర్నింగ్ ఆఫీసర్లు.. ఆ ఎస్సీ కోటా అభ్యర్థులు ఏ మతానికి చెందినవారో స్పష్టంగా తెలుసుకోవాలని పిల్‌లో కోరారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల అధికారికి ఆదేశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టును పిల్‌లో కోరారు. కేవలం హిందు, సిక్కు, బౌద్ధ మతంలో ఉన్న ఎస్సీలకు మాత్రం కేటగిరీ కోటా సీట్లు ఇవ్వాలని, ఇతర మతాల్లోని ఎస్సీలను తిరస్కరించాలని పిల్‌లో పేర్కొన్నారు. ఇరు మక్కల్ కచ్చి వ్యవస్థాపక అధ్యక్షుడు అర్జునన్ సంపత్ పిల్‌ను దాఖలు చేశారు.

# ప్రైవేటు ఆస్పత్రి నిర్వాకం.. ఫోన్ ద్వారా డెలివరీ చేసిన డాక్టర్.. తల్లీ, శిశువు మృతి



ఉత్తర ప్రదేశ్ : వైద్యుల నిర్లక్ష్యానికి పరాకాష్ట ఈ ఘటన. డెలివరీ కోసం ఓ గర్భిణి ప్రైవేటు ఆస్పత్రికి వస్తే ఫోన్ ద్వారా సూచనలిచ్చి డెలివరీ చేసింది ఓ లేడీ డాక్టర్. ఈ ఘటనలో ఆ తల్లి సహా అప్పుడే పుట్టిన బిడ్డ కూడా మరణించింది. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్, అయోధ్య జిల్లాలోని ఫైజాబాద్‌లో మంగళ వారం రాత్రి జరిగింది. ఈ ఘటనపై మృతురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేనిగంజ్‌కు చెందిన సురేష్ యాదవ్ భార్య సోని యాదవ్‌కు పురిటి నొప్పులు రావడంతో మంగళవారం ఫైజాబాద్‌లోని మా పరమేశ్వరి దేవి మెమోరియల్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ ఆమెను అంజలి శ్రీవాస్తవ అనే లేడీ డాక్టర్ పరీక్షించింది. సోని యాదవ్ ఆరోగ్య స్థితి మామూలుగానే ఉందని చెప్పింది. ఆ తర్వాత సోనికి డెలివరీ చేసే సమయానికి ఆ డాక్టర్ అందుబాటులో లేదు. దీంతో ఆమె ఫోన్‌లోనే ఇతర వైద్య సిబ్బందికి సూచనలిచ్చి డెలివరీ చేయించింది. వారికి సరైన అనుభవం లేకపోవడం వల్ల, డెలివరీ సమయంలో తలెత్తిన సమస్యల కారణంగా ఆ మహిళ, అప్పుడే పుట్టిన బిడ్డ మరణించారు. డెలివరీ జరిగిన కొద్ది సేపటికి బిడ్డ శ్వాస తీసు కోవడం లేదని సురేష్ యాదవ్‌కు చెప్పారు. దీంతో సురేష్ యాదవ్ అప్పుడే పుట్టిన ఆ బిడ్డను తీసుకుని వేరే ఆస్పత్రికి వెళ్లి పరీక్షిం చగా, అప్పటికే శిశువు మరణించినట్లు చెప్పా రు. ఇక, ఆస్పత్రికి తిరిగొచ్చేసరికి అతడి భార్య సోని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలి పారు.దీంతో ఆమెను కూడా వేరే ఆస్పత్రికి చికిత్స కోసం తరలించగా, ఆమె కూడా మరణి ంచినట్లు డాక్టర్లు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం కారణ ంగానే బాలింత, నవజాత శిశువు మరణి ంచారని బాధిత కుటుంబం ఆరోపించింది.

# భారత మిత్రులకు ఆందోళన అక్కర్లేదు.. హామీ ఇచ్చిన ఇరాన్



అమెరికా:ఇజ్రాయెల్, అమెరికా నెలకొన్న యుద్ధం నేపథ్యంలో కీలకమైన హర్మూజ్ జలసంధి నౌకల రాకపోకలపై గత కొన్నాళ్లుగా ఇరాన్ ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో భారత్‌కు కీలక హామీ ఇచ్చింది. 'భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు' అని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన చేసింది. ఈ భరోసాతో భారత్ కాస్త ఊపిరి పీల్చుకుంది.ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణా జరిగే హర్మూజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉంది. ఫిబ్రవరి 28న ఇజ్రా యెల్, అమెరికాతో వివాదం మొదలైనప్పటి నుంచి ఇరాన్ ఈ మార్గంలో రాకపో కలను దాదాపు నిలిపివేసింది. అయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహ పూర్వక దేశాల నౌకలను మాత్రమే అనుమ తిస్తున్నట్లు ఇరాన్ స్పష్టంచేసింది. ఈ దిగ్బం ధనంవల్ల భారత్ సహా పలుదేశాలకు ఇంధన సరఫ రాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే 8 భారత నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. వీటిలో దీఔ 5=, దీఔ జూవీ అనే రెండు ఎల్‌పీజీ క్యారియర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 94 వేల టన్నుల ఎల్‌పీజీ భారత్‌కు చేరింది. అయితే భారత్‌కు రావాల్సిన ఎల్‌పీజీ, ముడిచమురు, ఎల్ఎన్‌జీతో కూడిన మరో 19 నౌకలు ఇంకా అక్కడే చిక్కుకు పోయాయని అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన మంత్రిత్వ శాఖల సమావేశంలో షిప్పింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఈ వివరాలు వెల్లడించారు.చిక్కుకున్న నౌకల్లో భారత్‌కు చెందినవి 9 ఉండగా.. విదేశీ జెండాలతో భారత్‌కు వస్తున్నవి 10 ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభం కారణంగా మొత్తం 500 నిలిచిపోయినట్లు సమాచారం.

# బెంగాల్‌లో 14 మంది బంగ్లాదేశీ పౌరులు అరెస్ట్.. నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం




కోల్‌కతా: రైలులో ప్రయాణిస్తున్న బంగ్లాదేశ్ పౌరులను రైల్వే పోలీసులు గుర్తించారు. మహిళలు, పిల్లలతో సహా 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు నకిలీ అని నిర్ధారించారు. పశ్చిమ బెంగాల్‌లోని జలపాయ్‌గురి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఢిల్లీ వెళ్తున్న నార్త్‌ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో కొందరు అనుమానిత వ్యక్తులు ప్రయాణిస్తున్నట్లు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)కు సమాచారం అందింది. దీంతో జలపాయ్‌గురి రోడ్డు స్టేషన్‌లో ఆ రైలును రైల్వే పోలీసులు తనిఖీ చేశారు.కాగా, అనుమానిత వ్యక్తులుగా కనిపించిన 14 మందిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు, నలుగురు పిల్లలు ఉన్నారు. వారిని బంగ్లాదేశ్ పౌరులుగా గుర్తించారు.మరోవైపు వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు నకిలీ అని రైల్వే పోలీసులు నిర్ధారించారు. దీంతో నకిలీ ఆధార్ కార్డులతో పాటు వారి వద్ద ఉన్న మలేషియా కరెన్సీ, మొబైల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పని కోసం జమ్ము కశ్మీర్ వెళ్తున్నట్లు వారు చెప్పారని రైల్వే పోలీస్ అధికారి తెలిపారు. వారి గురించి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

# తిరుచ్చిలో టీవీకే చీఫ్ విజయ్ నామినేషన్.. రెండు నియోజకవర్గాల నుంచి బరిలోకి



తమిళనాడు :తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు విజయ్ తన ఎన్నికల ప్రచారం దూ కుడు పెంచారు. గురువారం ఆయన తిరుచ్చి తూర్పు నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన అభిమానులతో అక్కడ తీవ్ర కోలాహలం, కొంత గందరగోళం నెలకొన్నది. ఇదిలావుంటే విజయ్ నామినేషన్ వేయడానికి వెళ్తున్న ఒక ఘటన చోటుచేసుకుంది. విజయ్ కాన్వాయ్ వెంట వందలాది మంది అభిమానులు పోలీసుల నియంత్రణను సైతం లెక్కచేయకుండా పరుగులు తీశారు. ఈ సందర్భంగా కాన్వాయ్ పక్కన పరిగెడుతున్న ఓ మహిళ అదుపుతప్పి కిందపడిపోయారు. ఇది గమనించిన విజయ్ వెంటనే తన వాహనాన్ని ఆపి, కిందకు దిగి, గాయపడిన మహిళను వ్యక్తిగతంగా పరామర్శించారు. ఆమె క్షేమంగా ఉన్నారని నిర్ధారించుకున్న తర్వాత తన పర్యటనను కొనసాగించారు. ఈ సంఘటనతో అక్కడ కాసేపు ఉద్విగ్న వాతావరణం ఏర్పడింది. అనంతరం తిరుచ్చి తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ముత్తు మురుగేశ పాండియన్‌కు విజయ్ తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.


కాగా ఈ ఎన్నికల్లో విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఆయన పెరంబలూరులో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ తర్వాత విజయ్ దివంగత నేత ఎంజీ రామచంద్రన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొన్ని ప్రాంతాల్లో ఎల్పీజీ సిలిండర్ల కొరత ఉందని, అన్ని కుటుం బాలకు సరఫరా సరిగా అందుతోందా అని అడి గారు. ఇతర విషయాల కోసం ఢిల్లీ వెళ్లే ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్, సిలిండర్ల సమస్యను పరిష్కరించడానికి ఎందుకు వెళ్లలేదని విజయ్ ప్రశ్నిచారు.విలాత్తికులంలో పాఠశాల బాలిక హత్య ఘటనను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించారు. ప్రజలు తమ భద్రతపై భయంతో బతుకుతున్నారని, రాష్ట్రంలో రాజకీయ మార్పు అత్యవసరమని అన్నారు. అధికారంలో ఉన్న 'దుష్ట శక్తులను' ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న విజయ్.. గత ప్రభుత్వాలపై పుట్టించారు.

# రాఘవ్ చద్దాకు షాకిచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ తమ స్వంత ఎంపీ రాఘవ్ చద్దా షాకిచ్చింది. రాజ్యసభ డిప్యూటీ నేత హోదా నుంచి అతన్ని తప్పించింది. అతని స్థానంలో పంజాబ్ ఎంపీ అశోక్ మిట్టల్‌ను భర్తీ చేసింది. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో అశోక్ మిట్ల్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ప్రస్తుతం రాజ్యసభలో ఎంపీ సంజయ్ సింగ్ ఆ పార్టీ నేతగా కొనసాగుతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి రాజ్యసభలో మొత్తం 10 మంది సభ్యులు ఉన్నారు. పంజాబ్ నుంచి ఏడుగురు, ఢిల్లీ నుంచి ముగ్గురు ఉన్నారు. రాజ్యసభలో బీజేపీ, కాంగ్రెస్, టీఎంసీ తర్వాత నాలుగవ అతిపెద్ద పార్టీగా ఆప్ నిలిచింది.అయితే రాఘవ్ చద్దాను డిప్యూటీ నేత స్థానం నుంచి తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఓ సమయంలో ఆప్‌లో అతను కీలక నేతగా వ్యవహరించారు. కేజ్రీవాల్‌తో అత్యంత సన్నిహితంగా ఆయన ఉండేవారు. ఆప్ పుట్టిన నాటి నుంచి 37 ఏళ్ల చద్దా ఆ పార్టీతోనే ఉన్నారు. ఢిల్లీ మాడర్న్ స్కూల్ అల్యూమినిలో ఉన్న ఆయన.. ఛార్టర్డ్ అకౌంటెంట్ కూడా. అవినీతి ఉద్యమం చేపడుతున్న రోజుల్లో కేజ్రీవాల్‌కు చద్దా పరిచయమయ్యారు. 23 ఏళ్ల వయసులో ఆప్‌లో రాఘవ్ చద్దా కీలక పాత్ర పోషించారు. ఢిల్లీ లోక్‌పాల్ బిల్లు ఏర్పాటులో ముఖ్య భూమిక నిర్వర్తించారు. ఆమ్ ఆద్మీ జాతీయ ప్రతినిధి చద్దా ఫేమస్ అయ్యారు. అనేక టీవీ చర్చల్లో పాల్గొన్నారు. 26 ఏళ్ల వయసులోనే ఆ పార్టీ జాతీయ కోశాధికారిగా అతన్ని నియమించారు. 2020 ఢిల్లీ ఎన్నికల్లో రాజిందర్‌నగర్ నుంచి ఎన్నియ్యారు. ఢిల్లీ జల సంఘంలో వైస్ చైర్మెన్‌గా చేరారు. 2022లో రాజ్యసభకు ఎంపిక చేశారు. అయితే రాఘవ్ చద్దాను ఎందుకు డిమోట్ చేశారన్న దానిపై ఆమ్ ఆద్మీ నేతలు కారణం వెల్లడించలేదు. ఇటీవల అనేక పార్టీ కార్యక్రమాలకు రాఘవ్ దూరంగా ఉన్నారు. కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలకు క్లీన్ చిట్ ఇచ్చిన అంశంపై కూడా ఆయన స్పందించలేదు.

# మద్యం ఇవ్వలేదని.. వధూవరులపై పెళ్లి అతిథుల దాడి




భోపాల్: మద్యం సమకూర్చకపోవడంపై కొందరు పెళ్లి అతిథులు ఆగ్రహించారు. ఈ విషయంపై గొడవకు దిగారు. ఈ నేపథ్యంలో వధూవరులు, వారి కుటుంబ సభ్యులను కొట్టారు. ఈ దాడిలో పెళ్లికొడుకు, పెళ్లి కుమార్తెతో సహా పలువురు గాయపడ్డారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మార్చి 31న మంగళవారం రాత్రి పటాయ్ గ్రామానికి చెందిన మహేష్ జాతవ్ పెళ్లి జరిగింది. వధువు, ఆమె కుటుంబం అతడి ఇంటికి చేరగా కొన్ని పెళ్లి తంతులు పూర్తయ్యాయి.కాగా, పెళ్లి వేడుకకు హాజరైన కొందరు పొరుగువారు తమకు మద్యం ఏర్పాటు చేయకపోవడంపై వరుడు మహేష్‌తో వాగ్వాదానికి దిగారు. మద్యం సమకూర్చాలని లేదా దాని కోసం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరుడు మహేష్ నిరాకరించడంతో అతడితో గొడవపడ్డారు.మరోవైపు ఈ వివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వరుడు మహేష్, వధువుతో పాటు ఇరువురి కుటుంబ సభ్యులను ఆ వ్యక్తులు కొట్టారు. గాయపడిన కొందరిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఫిర్యాదు అందినట్లు పోలీస్ అధికారి తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# ప్రొఫెసర్‌తో సంబంధం అంటగడుతూ తోటి స్టూడెంట్స్ వేధింపులు.. వైద్య విద్యార్థిని ఆత్మహత్య



కర్ణాటక:కర్ణాటకలోని మల్లాడిహల్లిలో దారుణం జరిగింది. తనకు పాఠాలు చెప్పే ప్రొఫెసర్‌తో సంబంధం ఉందని తోటి విద్యార్థులు అవమానించడంతో వైద్య విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక, మల్లాడిహల్లిలోని రాఘవేంద్ర ఆయుర్వేద కళాశాలలో నిఖిత (22) అనే విద్యార్థిని బీఏఎంఎస్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. అదే కళాశాలలో పనిచేస్తున్న డా.రాజు అనే ప్రొఫెసర్‌తో నిఖితకు మంచి సన్నిహిత సంబంధం ఉండేది.అయితే, దీన్ని తప్పుగా అర్థం చేసుకున్న ఆమె క్లాస్‌మేట్స్ ఇద్దరి మధ్యా ఎఫైర్ ఉందని భావించారు. దీనిపై కళాశాలలో చాలా ప్రచారం జరిగింది. అలాగే, తోటి విద్యార్థులు కూడా ఈ అంశంపై వేధించే వారు. ఇద్దరి మధ్యా సంబంధంపై రకరకాలుగా మాట్లాడేవారు. చివరకు వారి వేధింపులు భరించలేక నిఖిత తన స్వగ్రామంలోని ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. ఒక సూసైడ్ లేఖ కూడా రాసింది. ఈ ఘటనపై యువతి తండ్రి ఉమా శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తోటి విద్యార్థుల వేధింపుల వల్లే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.వారు నిఖితను మానసికంగా వేధిస్తూ, అవమానాలకు గురి చేశారని కంప్లైంట్ చేశారు. తరచూ వేధించడం వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తనను ఇతరులు వేధిస్తున్న అంశంపై ఆమె తల్లిదండులకు కూడా చెప్పింది. వారు ఏదో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేవారు. అలాగే, చదువుపై దృష్టి పెట్టాలని కోరేవారు. చివరకు ఒత్తిడి భరించలేక నిఖిత ఆత్మహత్యకు పాల్పడింది.

# ఇండియాపై పాకిస్తాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే.. రాజ్‌నాథ్ సింగ్ వార్నింగ్



కేరళ:భారత్‌పై నిరంతరం కుట్రలకు తెరతీసే పాకిస్తాన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్తాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ఇండియా కఠినంగా స్పందిస్తుందని హెచ్చరించారు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్ని ఆసరాగా చేసుకుని, ఇండయాపై పాకిస్తాన్ ఎలాంటి కుట్రలకు తెరతీసినా.. భారత్ నిర్ణయాత్మక చర్యలకు దిగుతుందన్నారు.కేరళలో గురువారం జరిగిన సైనిక్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదన్నారు. యూరి దాడి తర్వాత సర్జికల్ స్ట్రైక్, పుల్వామా దాడి తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్.. ఇలా పాక్ దాడిచేసిన ప్రతిసారి గట్టి సమాధానం ఇచ్చాం అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. పహల్గాం దాడి జరిగి దాదాపు ఏడాది కావస్తోంది. గత ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు మరణించారు. అయితే, రాజ్‌నాథ్ సింగ్ తాజాగా పాకిస్తాన్‌పై చేసిన ఆరోపణలు ఆసక్తి కలిగిస్తున్నాయి.

పాకిస్తాన్ ఏదైనా కుట్రకు పాల్పడబోతుందని సమాచారం ఉందా అనే సందేహాలు మొదలయ్యాయి. పాక్ ఎలాంటి ప్రయత్నం చేస్తోందనేదానిపై రాజ్‌నాథ్ సింగ్ క్లారిటీ ఇవ్వలేదు. ఇటీవల ఇండియాపై పాకిస్తాన్ కూడా సంచలన ఆరోపణలు చేసింది. ఢిల్లీలో పట్టుబడిన పాకిస్తానీయులను అడ్డుపెట్టుకుని పాకిస్తాన్‌పై ఇండియా ఏదో ఆపరేషన్ ప్లాన్ చేస్తున్నట్లుందని

అక్కడి మీడియా ఆరోపిం చింది. అయితే, ఈ ఆరోపణలకు ఎలాంటి

ఆధారాల్ని పాక్ చూపలేకపోయింది.

# ఢిల్లీ కోర్టు జడ్జి నోట 29 అక్షరాల మాట.. అర్థం కోసం ఇంటర్నెట్‌లో జోరుగా సెర్చింగ్



ఢిల్లీ :ఢిల్లీ కోర్టు జడ్జి గురువారం ఓ కేసు తీర్పులో ఏకంగా 29 అక్షరాల పొడవైన పదాన్ని ఉపయోగించారు. ఈ పదం అర్థం ఏమిటా అని నెటిజన్‌లు ఇంటర్నెట్ జోరుగా వెతుకు తున్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతా రామన్ పై దాఖలైన పరువునష్టం కేసు విచారణ సందర్భంగా ఢిల్లీ కోర్టు న్యాయమూర్తి ఉపయోగించిన ఆ ఇంగ్లిష్ పదం ఇప్పుడు తెగ ట్రెండ్ అవుతోంది. ఆ పదమే ఈ పదాన్ని చూసి ఆశ్చర్యపోయిన నెటిజన్‌లు దాని అర్థమేం..ఎలా పలకాలి.. ఎక్కడ ఉపయోగిస్తారని నెట్టింట వెతుకుతున్నారు. ఇంతకీ ఆ పదం ఏంటి..? దాని అర్థం ఏంటి..అనే వివరాలు ఇపు ్పడు తెలుసుకుందాం..నిర్మలా సీతారామన్‌పై ఆమ్‌ఆద్మీ పార్టీ నేత సోమనాథ్ భారతి భార్య లిపికా మిశ్రా గతంలో పరువునష్టం దావా వేశారు. 2024 ఎన్నికల సమయంలో ఓ మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. తమ వైవాహిక విభేదాలను ప్రస్తావిస్తూ పరువుకు భంగం కలిగేలా మాట్లాడారని దావాలో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు కొట్టేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'ఫ్లాక్సినాసినిహిలపిలిఫికేషన్ అనే పదాన్ని ప్రయోగించారు. లిపికా మిశ్రా ఆరోపణల్లో నిజం లేదని, ఈ పిటిషన్‌కు ఎలాంటి అర్హత లేదని జడ్జి అన్నారు.కాగా ఈ అనే పదాన్ని ఏదైనా ఒక విషయాన్ని నిరుపయోగమైనదిగా పరిగణించే సమయంలో ఉపయోగిస్తారు. అంటే ఆ విషయం అంతగా విలువలేనిదని, పనికిరానిదని అర్థం. లాటిన్ మూలాల నుంచి ఈ పదం వచ్చింది. అనే నాలుగు పదాలను కలిపి దీన్ని రూపొందించారు. వీటన్నింటి అర్థం 'విలువ లేదు' అని..! అయితే చూడటానికి చాలా పొడవుగా..ఉపయోగించడం లేదు.

# టాస్ గెలిచిన కోల్‌కతా.. బౌలింగ్ ఎంచుకున్న కేకేఆర్



సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్ల మధ్య ఐపీఎల్ టీ20 మ్యాచ్ మరికొద్ది సేపట్లో ప్రారంభం కానుంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియం వేదికగా సాయంత్రం ఏడున్నర గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. మ్యాచ్ కోసం టాస్ గెలిచిన కేకేఆర్ బౌలింగ్ ఎంచుకుంది. రెండు జట్లకు ఈ మ్యాచ్ కీలకం. వేర్వేరు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడిన కేకేఆర్, ఎస్‌ఆర్‌హెచ్ జట్లు తమ మొదటి మ్యాచులో ఓడిపోయాయి.
దీంతో ఈ మ్యాచులోనైనా గెలిచి విజయాల ఖాతా తెరవాలని ఇరు జట్లు భావిస్తున్నాయి. సన్‌రై జర్స్ జట్టుకు బౌలింగ్ విభాగం ఇబ్బందిగా మారింది. ఐపీఎల్ టీముల్లో అత్యంత బలహీనమైన బౌలింగ్ కలిగిన జట్టుగా సన్‌రైజర్స్‌ను చెబుతున్నారు. బ్యాటింగ్ విభాగంలో బలంగానే ఉన్నప్పటికీ ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ సరైన స్కోర్లు చేయలే కపోతున్నారు. కానీ, కెప్టెన్ ఇషాన్ కిషన్ మాత్రం బ్యాటింగ్‌లో అదరగొడ ుతున్నాడు. ఇక, కేకేఆర్‌కు సంబంధించి కెప్టెన్‌గా ఉన్న అజింక్యా రహానేకు ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. ఈ రెండు జట్లకు సంబంధించి టీం అంచనాలివి. ఎస్‌ఆర్‌హెచ్‌ఇషాన్ కిషన్(వికెట్ కీపర్/ కెప్టెన్), అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, సలీల్ అరోరా, హర్ష్ దూబె, శివంగ్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, డేవిడ్ పేన్
కేకేఆర్‌అజింక్యా రహానె(కెప్టెన్), కామెరాన్ గ్రీన్, అంగ్రిక్ష్ రఘువంశీ(వికెట్ కీపర్), రింకు సింగ్, రమణదీప్ సింగ్, అనుకూల్ రాయ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరా, కార్తీక్ త్యాగి, బ్లెస్సింగ్ ముజారబానీ

# ఐపీఎల్ 2026లో ఒక్కో మ్యాచ్ ఆడిన అన్ని జట్లు.. అగ్రస్థానంలో ఉన్న టీం ఏది, చివర్లో ఉన్న జట్టేది



మార్చి 28 నుంచి ప్రారంభమైన ఐపీఎల్ 2026 సీజన్ ఆసక్తికరంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. మొత్తం 10 జట్లు తలో మ్యాచ్ ఆడి తమ ప్రస్థానాన్ని ప్రారంభించాయి. ఈ సీజన్‌ను రాజస్థాన్, బెంగళూరు, ఢిల్లీ, ముంబై, పంజాబ్ జట్లు విజయాలతో ఆరంభించగా, గుజరాత్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్, చెన్నై జట్లు ఓటములతో టోర్నీని మొదలుపెట్టాయి. గెలిచిన ప్రతి జట్టుకు రెండు పాయింట్లు వచ్చినప్పటికీ, నెట్ రన్‌రేట్ ఆధారంగా పాయింట్ల పట్టికలో స్థానాలు మారాయి. చెన్నైపై భారీ విజయాన్ని సాధించిన రాజస్థాన్ జట్టు ప్రస్తుతం అగ్రస్థానంలో నిలిచింది. ఆ జట్టు నెట్ రన్‌రేట్ ం4.171గా ఉండటం విశేషం. రెండో స్థానంలో బెంగళూరు జట్టు ం2.907 నెట్ రన్‌రేట్‌తో ఉంది. మూడో స్థానంలో ఢిల్లీ ం1.397 నెట్ రన్‌రేట్‌తో కొనసాగుతోంది. నాలుగో స్థానంలో ముంబై జట్టు ం0.687 నెట్ రన్‌రేట్‌తో ఉండగా, ఐదో స్థానంలో పంజాబ్ జట్టు ం0.509 నెట్ రన్‌రేట్‌తో నిలిచింది. ఇక మిగిలిన జట్లలో గుజరాత్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్, చెన్నై జట్లు వరుసగా ఆరు నుంచి పది స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇంకా లీగ్ దశలో ప్రతి జట్టు మరో 13 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. లీగ్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు క్వాలిఫయర్-1లో తలపడతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. మూడో, నాలుగో స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడతాయి. ఇందులో ఓడిన జట్టు టోర్నీ నుంచి తప్పుకుంటుంది. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు, క్వాలిఫయర్-1లో ఓడిన జట్టుతో క్వాలిఫయర్-2లో పోటీ పడుతుంది. ఆ మ్యాచ్ విజేత ఫైనల్‌లోకి చేరుతుంది. ఐపీఎల్ 2026 ప్రారంభం నుంచే ఉత్కంఠభరితంగా సాగుతోంది. రాబోయే మ్యాచ్‌లతో పాయింట్ల పట్టికలో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు వరుసగా ట్రోఫీలు సాధించిన చెన్నై జట్టు ఈ సారి కూడా చెత్త ప్రదర్శన కనబరుస్తుండడం ఫ్యాన్స్‌ని ఎంతగానో కలవరపరుస్తుంది.

# ఐపీఎల్ 2026లో ఛేజింగ్ జట్లదే హవా.. 5 మ్యాచ్‌ల తర్వాత పాయింట్స్ టేబుల్ ఎలా ఉందంటే..



చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఐపీఎల్ 2026 ఆరంభ మ్యాచులో ఆర్సీబీ అదరగొట్టింది. సన్ రైజర్స్ నిర్దేశించిన 202 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగి.. బోణీ కొట్టింది. ముంబై మురిసే.. గత 2-3 సీజన్‌లుగా ఆశించిన మేర రాణిం చలేక పోతున్న ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2026ను ఘనంగా ఆరంభించింది. రోహిత్ శర్మ వింటేజ్ ఆటతో అలరించడంతో కేకేఆర్ నిర్దేశించిన 221 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో ఛేజ్ చేసింది. తడబడిన చెన్నై.. ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన సీఎస్కే తొలి మ్యాచులో చిత్తుగా ఓడిపోయింది. తొలుత బ్యాటింగ్ చేసి 127 పరుగులకు కుప్ప కూలింది. అనంతరం రాజస్థాన్ రాయల్స్.. 12.1 ఓవర్లలోనే మ్యాచ్ ముగించి తొలి విజయాన్ని నమోదు చేసింది.
తొలి ఉత్కంఠ పోరు.. గుజరాత్, పంజాబ్ మధ్య ఉత్కంఠ భరితంగా మ్యాచ్ సాగింది. ఈ లో స్కోరింగ్ గేమ్‌లో పంజాబ్.. చివరి ఓవర్‌లో విజయం సాధించింది. గుజరాత్ నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో ఛేజ్ చేసింది. ఓడినా గుజరాత్ చివరి వరకూ పోరాడింది. సమీర్ రిజ్వీ షో.. లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ చిత్తుగా ఓడించింది. 142 పరుగుల లక్ష్య ఛేదనలో ఓ దశలో 26/4తో నిలిచినా.. సమీర్ రిజ్వీ అజేయ హాఫ్ సెంచరీతో గ్రాండ్ విక్టరీ సాధించింది. విజయంతో టోర్నీని ఆరంభించింది. ఇక ఐపీఎల్ 2026లో ఇప్పటివరకు జరిగిన ఐదు మ్యాచులలో ఛేజింగ్ చేసిన జట్టే గెలుపొందడం గమనార్హం. ఇందులో తొలి నాలుగు మ్యాచులలో హోం టీమ్ గెలవగా.. మరో మ్యాచులో లక్నోలో ఆడిన మ్యాచులో ఢిల్లీ గెలిచింది. ఐపీఎల్ 2026లో తొలి రెండు మ్యాచులలో భారీ స్కోర్లు నమోదు అయ్యాయి. కానీ ఇప్పుడు బౌలర్లు కూడా సత్తాచాటుతున్నారు. దీంతో మ్యాచులు ఉత్కంఠ భరితంగా మారిపోయాయి. పాయింట్స్ టేబుల్ ఎలా ఉందంటే.. మరోవైపు పాయింట్స్ టేబుల్‌లో రాజస్థాన్ రాయల్స్ అగ్రస్థానంలో నిలిచింది. ఆర్సీబీ, డీసీ, ముంబై, పంజాబ్ కింగ్స్.. ఆ తర్వాతి స్థానాల్లో నిలిచింది. గుజరాత్ 6, కేకేఆర్ 7, లక్నో 8, సన్ రైజర్స్ 9వ ప్లేసులో నిలిచాయి. చెన్నై సూపర్ కింగ్స్ అట్టడుగు స్థానమైన పదో ప్లేసులో ఉంది.

# నష్టాల్లో ప్రారంభమై లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. బలపడ్డ రూపాయి



భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు క్లోజింగ్ సమయానికి కాస్త పుంజుకుని, స్వల్ప లాభాలతో ముగిశాయి. ఉదయం ఒక దశలో ఏకంగా రూ.10 లక్షల కోట్లు మార్కెట్ నష్టపోయింది. ఇరాన్‌కు ట్రంప్ చేసిన హెచ్చరికలు మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. సెన్సెక్స్ ఉదయం 72,262.05 పాయింట్ల వద్ద భారీ నష్టంతో ప్రారంభమైంది. అంతకుముందు రోజు మార్కెట్ 73,134.32 వద్ద ముగిసింది. అంటే దాదాపు 900 పాయింట్ల నష్టంతో గురువారం ట్రేడింగ్ మొదలైంది. ఇంట్రాడేలో ఇంకా నష్టపోయి ఏకంగా 71,545.81 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత నెమ్మదిగా కోలుకున్న సెన్సెక్స్ ట్రేడింగ్ ముగిసే సమయానికి 185.23 పాయింట్ల (0.25 శాతం) లాభంతో 73,319 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 కూడా ఒక దశలో 496 పాయింట్లు నష్టపోయింది. తర్వాత 33.70 పాయింట్లు (0.15 శాతం) కోలుకుని 22,713 వద్ద ముగిసింది. ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్, యుద్ధం ముగియడానికి రెండు వారాలు సమయం పడుతుందని ప్రకటన చేయడంతో మార్కెట్లో అనిశ్చితి నెలకొంది. దీంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు పాల్పడ్డారు. ఆర్బీఐ తాజా రూల్స్ నేపథ్యంలో బ్యాంకింగ్ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఈ కారణాలన్నింటి వల్ల మార్కెట్ నష్టాలకు గురైంది.
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్, ఎస్బీఐ బ్యాంకులు, లార్సెన్ అండ్ టర్బో, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా వంటి సంస్థలు భారీగా నష్టపోయాయి. మరోవైపు రూపాయి విలువ బలపడింది. డాలర్‌తో మారకం విలువ 157 పైసలు కోలుకుని 93.13 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 108 డాలర్లకు చేరింది. అలాగే, ఔన్స్ బంగారం ధర 4616 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఏడాది పనిచేసినా 'గ్రాట్యుటీ' పక్కా.. 5 ఏళ్ల నిబంధన ఖతం.. కోట్లాది ప్రైవేట్ ఉద్యోగులకు లబ్ధి



కేంద్ర ప్రభుత్వం గతేడాది తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్స్‌తో గ్రాట్యుటీ అర్హతలో కీలక మార్పులు వచ్చాయి. ఏడాది పాటు పని చేస్తేనే గ్రాట్యుటీ పొందేందుకు ఉద్యోగులకు అర్హత లభించనుంది. అంతకు ముందు 5 సంవత్సరాల పాటు అంతరాయం లేకుండా పని చేసిన వారికి మాత్రమే గ్రాట్యుటీ పొందేందుకు అర్హత ఉండగా దానిని ఏడాదికి తగ్గించారు. అయితే, కొత్త కార్మిక చట్టాలు ఎప్పటి నుంచి వర్తిస్తాయనే విషయంపై తొలుత కొంత గందరగోళం నెలకొంది. దీంతో కేంద్రం క్లారిటీ ఇచ్చింది. కొత్త లేబర్ కోడ్స్ ప్రకారం గ్రాట్యుటీ లెక్కింపు 2025, నవంబర్ 21 నుంచే వర్తిస్తుంది స్పష్టం చేసింది. దీంతో కోట్లాది మంది ప్రైవేట్ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది.
కొత్త కార్మిక చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాత లేదా ఆ తేదీన ఒక కంపెనీలో చేరిన కార్మికులు మాత్రమే తమ యజమాని వద్ద ఒక సంవత్సరం నిరంతర సేవను పూర్తి చేసిన తర్వాత గ్రాట్యుటీని పొందేందుకు అర్హులు అవుతారు. అయితే, ఏడాది గ్రాట్యుటీ రూల్ అనేది ఉద్యోగులందరికీ వర్తించదని గుర్తుంచుకోవాలి. కేవలం ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు మాత్రమే ఈ ఏడాది గ్రాట్యుటీ రూల్ వర్తిస్తుంది. కొత్త లేబర్ చట్టాల ప్రకారం ఏడాది గ్రాట్యుటీ రూల్ అనేది ఫిక్స్‌టర్మ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ వర్కర్లకు మాత్రమే వర్తిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. శాశ్వత లేదా రెగ్యులర్ ఉద్యోగులకు పాత నిబంధనలే ఉంటాయని తెలిపింది. అంటే వారికి 5 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నట్లయితేనే గ్రాట్యుటీ వర్తిస్తుంది. మరోవైపు, మరణ లేదా వైకల్యం ఏర్పడినప్పుడు రూల్స్ మారతాయి. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులు అంటే నిర్దేశిత టైమ్ పీరియడ్ కోసం కంపెనీలు ఉద్యోగులను నియమించుకుంటాయి. రాతపూర్వకంగా కాంట్రాక్ట్ కుదుర్చుకుంటాయి. ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు ఇలా నిర్దేశిత సమయం కోసం మాత్రమే వారు పని చేస్తారు. అలాంటి సందర్భాల్లో గ్రాట్యుటీ అనేది ప్రో రాటా బేసిస్ ఆధారంగా లెక్కిస్తారు. అంటే వారు ఎంత కాలం పని చేశారు అనేదాని ఆధారంగా లెక్కలోకి తీసుకుంటారు. 5 ఏళ్లలోపు సర్వీసు ఉన్నప్పటికీ వారికి గ్రాట్యుటీ లభిస్తుంది.
కొత్త నిబంధనల ప్రకారం గ్రాట్యుటీ లెక్కించేందుకు బేసిక్ పే, డియర్ నెస్ అలవెన్స్, రిటెయినింగ్ అలవెన్స్ వంటివి ఉద్యోగి మొత్తం శాలరీలో 50 శాతంగా ఉండాలి. దాని ప్రకారమే గ్రాట్యుటీ లెక్కించి ఇస్తారు. సాధారణంగా గ్రాట్యుటీని చివరగా తీసుకున్న వేతనం, పని చేసిన కాలం, బేసిక్ శాలరీ పరిగణనలోకి తీసుకుని లెక్కిస్తారు. ప్రస్తుతం చాలా వరకు కంపెనీలు ఉద్యోగుల బేసిక్ పేను 30 శాతంగా ఇచ్చి మిగిలిన వేతనాన్ని అలవెన్సుల రూపంలో అందిస్తున్నాయి. అయితే, కొత్త లేబర్ కోడ్స్ ప్రకారం బేసిక్ పే డీఏ వంటివి 50 శాతంగా, అలవెన్సులు 50 శాతంగా ఉండాలి. దీంతో గ్రాట్యుటీ పెరుగుతుంది. అయితే, ఉద్యోగుల చేతికి అంతే శాలరీ తగ్గిపోతుందన్న ఆందోళనలు నెలకొన్నాయి.

# ఐపీఎల్‌లో ఆడేందుకు కోర్టును ఆశ్రయించిన శ్రీలంక బౌలర్



**న్యూఢిల్లీ:** శ్రీలంక క్రికెటర్ నువాన్ తుషార కోర్టును ఆశ్రయించారు. ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కొలంబో జిల్లా కోర్టులో అతను కేసు దాఖలు చేశాడు. ఐపీఎల్‌లో ఆడే హక్కును కల్పించాలని లంక కోర్టును అతను కోరాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు లంక క్రికెట్ బోర్డు నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తెచ్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఫిట్‌నెస్ సరిగా లేని కారణంగా తుషారకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చేందుకు బోర్డు తిరస్కరించింది. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు అతనికి క్లియరెన్స్ దక్కలేదు. వాస్తవానికి 31 ఏళ్ల క్రికెటర్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టుతో కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. కానీ లంక బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో ఇప్పుడు అతను కోర్టును ఆశ్రయించాడు. ఏప్రిల్ 9వ తేదీన ఈ కేసుపై విచారణ జరగనున్నది.

# సీఎస్కే అభిమానులకు గుడ్‌న్యూస్.. ధోనీ ముందే వచ్చేస్తున్నాడు..



చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు శుభవార్త! గాయంతో రెండు వారాల పాటు ఐపీఎల్ 2026కు దూరమైన మహేంద్ర సింగ్ ధోనీ.. త్వరగా కోలుకుంటున్నాడు. దీంతో అతడు అనుకున్న సమయాని కంటే ముందే మ్యాచ్ ఆడే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు.. ధోనీ ప్రాక్టీస్ కోసం కిట్ పట్టుకుని నడుస్తున్న వీడియోను షేర్ చేసింది. ఈ వీడియో వైరల్‌గా మారింది. ఓ పక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కొనసాగుతుండగా చెన్నై సూపర్ కింగ్స్‌కు శుభవార్త అందింది. గాయం కారణంగా ఈ లీగ్‌లో తొలి రెండు వారాలు ఆటకు దూరమవుతాడని భావించిన ఆ జట్టు స్టార్ ప్లేయర్ మహేంద్ర సింగ్ ధోనీ.. ఊహించిన దానికంటే ముందుగానే కోలుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మహీ.. ప్రాక్టీస్ ప్రారంభించాడు. దీంతో మరికొన్ని రోజుల్లోనే అతడు తిరిగి బరిలోకి దిగే అవకాశం ఉందని సమాచారం. కాగా ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ కీలక ప్రకటన చేసింది. ఎంఎస్ ధోనీ కాలి కండరాల గాయంతో బాధపడుతున్నట్లు తెలిపింది. సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రస్తుతం ధోనీ రిహాబిలిటేషన్‌లో ఉన్నాడని సీఎస్కే వెల్లడించింది. ఈ గాయం నుంచి కోలుకోవడానికి కనీసం రెండు వారాలు పట్టే అవకాశం ఉందని, దాంతో ధోనీ తొలి 2 వారాలు ఐపీఎల్‌కు దూరం కానున్నట్లు పేర్కొంది. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ధోనీ కాస్త ముందుగానే మ్యాచ్ ఆడే అవకాశం కనిపిస్తోంది. మహేంద్ర సింగ్ ధోనీ నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తోన్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రాక్టీస్ చేయడానికి తన కిట్‌ను తీసుకెళ్తోన్న వీడియోను చెన్నై సూపర్ కింగ్స్ పోస్టు చేసింది. దీంతో ధోనీ కోలుకుంటున్నాడని చెప్పకనే చెప్పింది. సీఎస్కే తన తొలి మ్యాచ్‌ల రాజస్థాన్ రాయల్స్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ఆ జట్టు తన తర్వాతి మ్యాచ్‌లలో శుక్రవారం పంజాబ్ కింగ్స్‌తో తల పడనుంది. ఈ మ్యాచ్ తర్వాత ధోనీ తుది జట్టులోకి వస్తాడని ప్రచారం జరుగుతోంది. ఇక భారీ ఎదురైంది.

# లుంగీ ఎంగిడి మైండ్‌బ్లోయింగ్ స్లో యార్కర్.. పూరన్ ఫ్యూజుల్ ఔట్, వికెట్లు ఫట్



ఢిల్లీ క్యాపిటల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో లుంగీ ఎంగిడి బౌలింగ్ ప్రదర్శన హైలెట్‌గా నిలిచింది. టీ20 వరల్డ్‌కప్‌లో స్లో బంతులు వేసి ప్రత్యర్థి బ్యాటర్లను బోల్తా కొట్టించిన ఎంగిడి.. ఐపీఎల్ 2026 తొలి మ్యాచ్‌లో కూడా అలాంటి బంతులే వేసి ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. లక్నో హార్డ్ హిట్టర్ నికోలస్ పూరన్‌కు వేసిన స్లో యార్కర్ మ్యాచ్‌కే టీ20 వరల్డ్‌కప్‌లో సౌతాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి పేరు మార్మోగింది. భారీ స్పీడ్‌తో వేయగల ఈ పేసర్ స్లో యార్కర్లు, స్లో బంతులు వేసి సౌతాఫ్రికా సెమీస్ వరకూ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా భారత్‌పై మ్యాచ్‌లు కూడా అద్భుత బౌలింగ్ చేశాడు. ఇప్పుడు అదే బౌలింగ్ టైమింగ్‌ను ఐపీఎల్ 2026లోనూ ప్రదర్శిస్తూ ఆకట్టుకుంటున్నాడు.
లక్నో సూపర్ జెయింట్స్ - ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో లుంగీ ఎంగిడి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. లక్నో సూపర్ జెయింట్స్ టాప్ బ్యాటర్లతో పాటు టెయిలెండర్లను అవుట్ చేసి ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా లక్నో డైనమైట్ నికోలస్ పూరన్‌కు ఒక అద్భుతమైన బంతి వేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు.
పవర్ ప్లే తర్వాత క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టిస్తాడని అందరూ అనుకున్నారు. 7 బంతుల్లో 8 పరుగులు చేసి నిలకడగా ఆడుతున్న సమయంలో లుంగీ ఎంగిడి వేసిన స్లో యార్కర్ దెబ్బకు పూరన్ ఫ్యూజులు ఎగిరిపోయాయి. స్లో యార్కర్‌ను అడ్డుకోలేక.. షాట్ ఆడలేక వికెట్లు కోల్పోయాడు. ఎంగిడి ఇలాంటి బంతులనే టీ20 వరల్డ్‌కప్‌లోనూ వేసి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ఈ మ్యాచ్‌లో లుంగీ ఎంగిడి 3.4 ఓవర్లు బౌలింగ్ చేసి 27 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు కీలక వికెట్లు తీసుకున్నాడు. పవర్ హిట్టింగ్ బ్యాటర్ పూరన్‌తో పాటు ఆఖర్లో నోకియా, మొహ్సిన్ నక్వీని వరుస బంతుల్లో అవుట్ చేసి లక్నో ఆలౌట్ కావడంలో కీలక పాత్ర పోషించాడు. లుంగీ ఎంగిడి ఢిల్లీలో కీలక పాత్ర పోషిస్తుండటంతో ఆ జట్టుకు బాగా కలిసొచ్చే అంశంగా మారింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ఇకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన లక్నో సూపర్ అయింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567